Reg. No. 1118.
315643
Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 7-1-43 * No. 248

ఆహారసమస్య నానాటికి విషమరూపం దాల్చుచున్నది

జాతీయ ప్రభుత్వం

కాంగ్రెస్‌ముస్లింలీగులను మినహాయించి ఏర్పరుపవలెను

భారత అసెంబ్లీకి సర్దార్ శాంతసింగుగారి తీర్మానం

ఢిల్లీ, జనవరి 6:—

దేశములో నిపుడేర్పడిన రాజకీయ అస్థంభనమును తొలగించి రాజకీయ సమస్యను పరిష్కరించుట కొక కొత్త విధానమును సూచించుచు భారతఅసెంబ్లీ బడ్జెటు సెషనులో ఒకతీర్మానం నుపపాదించునట్లు సర్దారు శాంతాసింగుగారు నోటీసు పంపియున్నారు

ఈ తీర్మానం ఈ క్రింది రూపమునన్నది:—

"ప్రస్తుతము దేశములో యేర్పడిన రాజకీయ పరిస్థితులలో కాంగ్రెసుపార్టీకిని ముస్లింలీగు పార్టీకిని సమాధాన మెంతమాత్రమును కలుగదు. గనుక యీ రెండుపక్షముల ప్రతినిధులను వదలివేసి తక్కిన అన్నిపక్షముల ప్రతినిధులతోను కూడిన జాతీయ ప్రభుత్వమును వెంటనే నెంటరులో యేర్పరుపరచవలెను. ఇందు నిమిత్తము ఇండియా దొరతనమువారు వెంటనే ముస్లిములీగుతో సంబంధములేని యితర ముస్లిము పక్షములు, హిందూ, సిక్కు, భారతక్రయిస్తవ, ఆంగ్లో-ఇండియను, సిమ్ముజాతి, పార్శీ, ప్రభుత్వోద్యోగులు కానియూరపియనుల మొదలైన పక్షముల నాయకుల నాహ్వానించి ఒక సభను జరుపవలెను. వీరందరును కలసి ఒకరిని నాయకుని ఒక సంఘమును యెన్నుకొనవలెను.

కేంద్ర ప్రభుత్వ మేర్పరచు విధానం

ఈదినమను తెలుపబడిన పద్ధతిప్రకారము ఇండియాలో సెంటరులో వెంటనే తాత్కాలికముగా జాతీయప్రభుత్వము నేర్పరుచుటను గురించి బ్రిటను దొరతనమువారితో రాయబారములను జరుపుటకు యీనాయకునికను అతని వుపసంఘమునకును అధికారము నియ్యవలెను.

(బి) కాంగ్రెసు, ముస్లింలీగు పక్షములకు సమాధానము కుదురువరకును యీ జాతీయ ప్రభుత్వము అమలులో నుండవలెను.

ప్రభుత్వానికి వుండు అధికారాలు

(బి) ఈ జాతీయ ప్రభుత్వము బ్రిటను రాజుగారికే బాధ్యముగా నుండవలెనుగాని యుద్ధమును కొనసాగించుట, సేనల యేర్పాటులుతప్ప తక్కిన ప్రభుత్వశాఖలన్నిటి మీదను సంపూర్ణాధికారమును సంపూర్ణ బాధ్యతయును కలిగి వుండవలెను. అందుకు అవసరమైన కన్వన్షనులు జరుగవలెను. యుద్ధమును కొనసాగించుటకును యేర్పాటులను చేయుటకును భారత ప్రధాన సేనాని కొక్కనికి మాత్రమె అన్ని బాధ్యతలును వుండవలెను. అతడు మిత్రమండలి యుద్ధ సంఘమువారితో ఆలోచించి తన విధులను నెరవేర్చుచుండవలెను.

ఇపుడు ఆస్ట్రేలియాలో ప్రభుత్వసంఘములో దేశరక్షణశాఖాసభ్యునకున్న అధికారము లన్నియును యిండియాలో జాతీయ ప్రభుత్వములో దేశరక్షణశాఖా సభ్యునకు గూడ నుండవలెను గాని అంతకంటె హెచ్చుగా మరెట్టి అధికారములును వుండగూడదు.

మంత్రుల నియామకం

(సి) అన్ని పక్షములవారిచేతను ఎన్నుకొనబడిన నాయకుడు మంత్రులుగా నుండుటకు కొంతమంది పేర్లను రాజప్రతినిధికి తెలియజేయవలెను. వారిలోనుండి కొందరిని రాజప్రతినిధి మంత్రులుగా నియమించవలెను. ఈ మంత్రివర్గమునకు సమష్టిబాధ్యత యుండవలెను. మంత్రివర్గమునకును తనకును అభిప్రాయభేదము కలిగినపుడుమంత్రివర్గము వారి నిర్ణయమును తిరస్కరించుటకు రాజప్రతినిధికి అధికారముండవలెను. అపుడు మంత్రులందరును రాజీనామాల నియ్యగోరినచో రాజీనామాలనిచ్చి మంత్రిపదవులను వదలిపోవచ్చును.

(డి) ఈ మంత్రివర్గమువారు అధికారమును స్వీకరించినవెంటనే యుద్ధములో మిత్రమండలికి తాము సర్వవిధములా సహాయము చేసెదమని బహిరంగముగాను మిక్కిలి స్పష్టముగాను ప్రమాణపూర్వకముగాను ఒక ప్రకటన చేయవలెను.

రష్యనుల సర్వతోముఖ విజయము

నాల్చిక్ సిమిలియాన్స్కయా మొరోజోవ్స్కలు వారివశమైనవి

కాకససులో జర్మనుసేనలకు విషమపరిస్థితి

క్రిమియావంకకు పలాయనము సాగించు సూచనలు

మాస్కో, జనవరి 6:—

కాకససుతూర్పుభాగమున నాల్చిక్ ప్రోఖ్లాదనీలును, స్టాలినుగ్రాడు రంగములో సిమిలియాన్స్కయాయును, వరోనెజురంగములో మిల్లెరోవోకు 50 మైళ్లదూరమున మొరోజోవ్స్కయును తమవశమైనట్లు రష్యను సైనికప్రకటన వెలువడినది.

స్మాలెన్స్కరంగంలో రైల్వేజంక్షను అగు నెవెలులోని జర్మనుసేనకు అపాయము హెచ్చుచున్నది.

జర్మను సేనలకు విషమస్థితి

మాస్కో, జనవరి 6:—

కాకససు రంగములోని జర్మనుసేనలకు, మూడుప్రక్కల పురోగమనము సాగించుచూడు రష్యనుసేనలవల్ల ఉపద్రవ మేర్పడుచున్నది. ఒకరష్యనుసేన స్టాలిన్గ్రాడు-క్రాస్నోడారు రైలుమార్గముమీద కొటల్నికోవోనుండి దక్షిణముగావచ్చి కాకససులో ప్రవేశింపనున్నది. రెండవ రష్యనుసేన కాకససు తూర్పుభాగమున మజ్డాకునుండి ఉత్తరముగా పోవుచున్నది. మూడవ రష్యనుసేన కలాముక్ ప్రదేశమునుండి నైరృతిగా కాకససులోనికిరాజూచుచున్నది. ఈ మూడు రష్యనుసేనలు టిఖారెట్స్కవద్ద కలియుటకు సంకేత మేర్పరచుకొనెను. అట్లు కలసినవెంట కాకససులోని జర్మనుసేనలన్నియు వీటి మధ్య చిక్కుపడిపోవును.

క్రిమియావంకకు పలాయనము

ఇట్లు చిక్కుపడకుండ తప్పించుకొనవలెననుచో త్వరగా క్రిమియాకు పారిపోవుటతప్ప గత్యంతరములేదు. అజోఫ్‌సముద్రమంతయు చలికి పేరుకొని మంచుగడ్డగా నున్నది. కనుక క్రిమియాతూర్పుకొన యనుకర్చికిని కాకససుకును మధ్య కెర్చ్ జలసంధి అను పేరనున్న సన్నని అజోవు సముద్రభాగముపై జర్మనుసేనలు నడిచిపోయి క్రిమియా చేరుకొనవచ్చును. కాకససులోని జర్మనుసేన లీవిధముగా పలాయనము సూచనలు కనుపించుచున్నవి. రాష్టావుచుట్టు రష్యనుసేన లుండుటచేత రాష్టావుమీదుగా ఈజర్మనుసేన లింకను ఉత్తరముగా యుక్రేనుకు పోవుట కష్టము. కనుక ఇవి రాష్టావు కింకను దక్షిణమున ఆగి క్రిమియాకే పయనము సాగించవలసియున్నది.

ముఖ్యమగు రష్యను విజయములు

కాకససు తూర్పుభాగమున మజ్డాకును కొలదిరోజుల క్రిందటనే రష్యనులు పట్టుకొనిరి. మజ్డాకుకు 70 మైళ్లదూరమున నైరృతిగానున్న నాల్చికును, మజ్డాకు - నాల్చికులమధ్యనున్న ముఖ్యమైన రైల్వేజంక్షను అగు ప్రోఖ్లాదనీని రష్యను లిప్పుడు పట్టుకొనినట్లు వారి సైనికప్రకటన తెలుపుచున్నది. ప్రోఖ్లాదనీని ఆక్రమించినది, మజ్డాకునుండి ముందుకు వచ్చిన రష్యనుసేనయే.

గ్రాజ్ని పెట్రోలు గనులకు రక్షణ

నాల్చిక్ ప్రోఖ్లాదనీ మజ్డాకులు మూడును వారి స్వాధీనమగుటచేత, గ్రాజ్ని పెట్రోలు గనులవంకకు పోయి పెట్రోలును వశపరచుకొను హిట్లరు ఆశ అడియాసయైనదని ధైర్యముగా చెప్పవచ్చును.

జర్మనీ జపానుల కార్యక్రమమునకు విఘాతము

మజ్డాకు, నాల్చికులలో స్థిరపడి అచ్చటినుండి దక్షిణముగా పర్షియాలో ప్రవేశింపవలెనని జర్మనీ ఉవ్విళ్లూరుచుండెను. జపానువారి సేనయు జర్మనుసేనయు పర్షియాలో సంధించుటకు కార్యక్రమము తయారుచేసికొనెను. జర్మనుసేన నాల్చికు మజ్డాకుల దాటి ఇక దక్షిణముగా పోజాలదు కనుక ఆ కార్యక్రమము సంపూర్ణముగా భగ్నమైనది. జర్మనీ జపానుల ఆశాసౌధములు కూలిపోయినవి.

కాట్లాన్ రెవస్కయా ఆక్రమణము

నాల్చికునుండి తూర్పుగాపోవు బ్రాంచి రైలుమార్గము మజ్డాకు-రాష్టావు రైలుమార్గమును కలియుచోటగు కాట్లాన్ రెవస్కయా గూడ రష్యనుహస్తగతమైనది. నాల్చికయా అను రైల్వేజంక్షనునుగూడ వారు పట్టుకొనిరి. పియాటిగార్స్కనుకూడ జర్మనులు వదలవలసివచ్చును. చలికాలములో ఇది మంచినివాసస్థానము.

టిఖారెట్స్క ప్రాముఖ్యము

కాకససులోని శత్రుసేనలను చుట్టుముట్టదలచిన మూడు రష్యనుసేనలును కలియనున్నచోటగు టిఖారెట్స్కపట్టణము స్టాలిన్ గ్రాడు - క్రాస్నోడారు రైలుమార్గమును, రాష్టావు-మజ్డాకు-బాకూ రైలుమార్గమును కలియు స్థలమునందున్నది. కాకససులోని ఈ రెండు రైలుమార్గములకు వశపరచుకొనుటకు రష్యనులు ప్రయత్నము ప్రారంభించిరని చెప్పవచ్చును. మజ్డాకులో నున్న రష్యనుసేన రైలుమార్గముమీదుగా రాష్టావు వంకకు పయనము సాగించుచున్నది. కాటల్నికోవో నుండి దక్షిణముగా స్టాలిన్‌గ్రాడు-క్రాస్నోడారు రైలుమార్గముమీదుగా మరొక రష్యను సేన కాకససులో అడుగుపెట్టనుంకించుచున్నది.

కాకససు పడమటి భాగము

ఈ రష్యను సంరంభ మంతయు కాకససు తూర్పుభాగములోనే. కాకససు పడమటిభాగమున విజృంభించుటకు వారికి ప్రస్తుతము క్రాస్నోడారు ప్రదేశంలో తగినంతసైన్యము లేదు.

ప్రోఖ్లాదనీలో విజయమునకు ముఖ్యకారణము కందకముల నుండి రష్యను లుపయోగించిన శక్తిమంతమగు మార్టర్ ఫిరంగి గుండ్ల పరంపరలు.

జర్మను నష్టము

డిసెంబరు 24 నుండి జనవరి 4 వ తేదీలోగా కాకససులో 11 వేల మంది జర్మను సైనికులు మరణించిరి.

(2 వ పేజి చూడుడు)

బ్యూరట్ ఆక్రమణ

వాడిజెంజెంవద్ద రోమెలు సంరక్షణ కార్యాలు

దక్షిణ లిబియాలో ఫ్రెంచిసేన పురోగమనం

కైయిరో, జనవరి 5:—

బ్రిటిషు 8 వ సేన యిపుడు బ్యూరటును ఆక్రమించుకొనియున్నదని యిక్కడ యీవాళ రాత్రి తెలిసెను. బ్యూరట్ సిర్టేకు 60 మైళ్ల దూరమున కోస్తారోడులో నున్నది. రామెల్ కందకములు త్రవ్వుకొనుచున్నట్లు తెలుపబడిన వాడిజెంజెం బ్యూరటుకు 20 మైళ్లు పశ్చిమంగా నున్నది.

మిసురాటాకును ఎల్గెర్డా హీయాకును వెళ్లే రెండు మార్గాలను అడ్డుటకు రామెల్ సేనలు వాడిజెంజెంవద్ద కందకాలు త్రవ్వుకొనుచున్నట్లు సూచన లున్నవని యీవాళ మొరాకోరేడియో తెలిపెను. అక్షసేనల మీద తుదిదెబ్బ తీయుటకు మాంట్గొమరీ సేనాని తనసేనలను సిద్ధపరుస్తున్నాడు.

సుస్సేవె విమానదాడి

నేటి మధ్యప్రాచ్యయుద్ధ కార్యాలయ ప్రకటన యిట్లు తెలిపెను:—

భూసైన్యములచర్యల తెలుపదగిన విశేష సమాచార మేమీ లేదు. నిన్నయుద్ధ భూమిమీద ముఖ్యమైన విమానచర్యలు కూడా యేమీ జరుగలేదు. మన బరువు బాంబర్లు సూస్సేమీద పగటిదాడి జరిపెను. రేవుస్థలమునకు, భవనాలకు బాంబులు తగిలెను. లంపెడూసాద్వీపమువద్ద ఒక జర్మను బాంబరును మన పోరాట విమానాలు కూల్చెను. ఈ కార్యములకు వెళ్లిన వాటిలో మన విమాన మొకటి తిరిగిరాలేదు.

ఫ్రెంచిసేన ముఖ్యమైన శత్రుస్థలము పట్టుకొనెను

మొరాకో రేడియో యీక్రిందిప్రకటన గావించెను. వాతావరణ పరిస్థితులు బాగుపడినందున ఫ్రెంచిసేనలు దక్షిణ లిబియాలో తమ పురోగమనం సాగిస్తూ ఒక ముఖ్యమైన శత్రుస్థావరమును పట్టుకొనెను. ఈ స్థలమును మళ్లీ పట్టుకొనుటకు తిరుగుదాడి చేసిన శత్రుసేనను మనసేనలు బలముతో ప్రతిఘటించి శత్రువు ఉత్తరమునకు ఉపసంహరించునట్లు చేసెను.

ఆక్రమిత దేశములందలి ఆస్తిహక్కులు

అక్షరాజ్యములను వెడలగొట్టినతరువాత హక్కుదారులకు భుక్తపరిచెదరు

అక్షరాజ్యములకు మిత్రమండలివారి హెచ్చరిక

వాషింగ్టను, జనవరి 5:—

అక్షరాజ్యములను ఆక్రమిత దేశములనుండి వెడలగొట్టినతరువాత, ఆ దేశములయందలి ఆస్తి హక్కులు నిజమైన హక్కుదారులకు తిరిగి భుక్తపరుపబడునని మిత్రమండలి రాజ్యములు 17, ఫ్రెంచి నేషనల్ కమిటీవారు కలిసి నేడు అక్షరాజ్యములకు హెచ్చరిక గావించిరి. సమష్టిగా అందరుగావించిన ప్రకటన మూలకముగా ఈ హెచ్చరిక తెలుపబడెను. ఈ హెచ్చరికను నేడు విదేశాంగశాఖవారు ప్రకటించుచున్నారు. శత్రువుల చర్యలవలన చేతులు మారిన హక్కులన్నిటికిని, అనగా బహిరంగముగా కొల్లగొట్టుటవలన గాని, న్యాయసమ్మతమైనవిగా నగపడునట్లుచేయు వ్యవహారములవల్ల గాని, ఆస్తిదారులు యిష్టపడియే తమ ఆస్తిని అన్యాక్రాంతము చేసినట్లు కనబడుచు పనులవల్లగాని చేతులు మారిన హక్కులన్నింటికి యిది వర్తించును. ఇందు విషయమై ప్రమేయం గలవారందరికిని ముఖ్యంగా తటస్థరాజ్యములయందలి వారికి ఈ హెచ్చరిక గావింపబడుచున్నది.

లండనులో ప్రకటన

లండన్, జనవరి 5:—

తమచే జయింపబడినట్టి లేదా తమ అధీనములోనికివచ్చినట్టి దేశములను అక్షరాజ్యములవారు కొల్లగొట్టు నుద్దేశ్యమును ప్రతిఘటించి వమ్ముచేయుటకు మిత్రమండలి వారు కృతనిశ్చయులైయున్నారని స్పష్టము చేయు ప్రకటనొకదానిని నేడు క్రితము ప్రభుత్వమువారును, మిత్రమండలిలో చేరియున్న తక్కిన 16 రాజ్యములవారును, ఫ్రెంచి నేషనల్ కమిటీవారును లండనులో గావించిరి.

ఈప్రకటనలో ఇండియా ప్రభుత్వముగూడ చేరినది

బొంబాయి, జనవరి 6:—

ఆక్రమిత దేశముల యందలి ఆస్తి హక్కులను పునరుద్ధరించువిషయమై మిత్రమండలి వారందరు కలిసి చేసిన ప్రకటనలో ఇండియా ప్రభుత్వమువారు చేరియున్నారు.

ప్రకటనలో చైనాప్రభుత్వమువారి సంతకము

బొంబాయి, జనవరి 6:—

మిత్రమండలి రాజ్యములవారు గావించిన ప్రకటనలో చైనా ప్రభుత్వముగూడ సంతకము చేసినట్లు సంకేతంనుండి వార్త వచ్చినది.

కలకత్తాలో సర్కారుగారి ప్రకటన

ఎగుమతుల నిషేధించు విషయమై ప్రభుత్వం మార్చిలో పునరాలోచించెదరు

గుడ్డలకరువు గూర్చి భారతవర్తక సంఘం విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 6:—

నలినిరంజన సర్కారుగారు, ఇండియాప్రభుత్వ వాణిజ్యసభ్యుడు నేడుదయం కలకత్తా రిలీఫ్ కమిటీవారు ఏర్పాటుచేసిన కాఫీహౌటలు ప్రారంభోత్సవం జరుపుమ వారి నభినందించి ఇట్లు చెప్పిరి:—

మనదేశంలో ఇపుడు ఆహారసమస్య చాలా తీవ్రరూపం దాల్చింది. జనం దుకాణాలవద్ద కుమ్ముకుంటున్నారు. సరకురవాణా సౌకర్యాలు లేక ధరలు పెరిగినవి. కర్మలకత్తానుండి చాలా సంసారాలు వెళ్ళిపోయినందున ఉన్నమగవారు భోజనాలకు యిబ్బంది పడుచున్నారు. గొప్పవారు ఎక్కువ డబ్బిచ్చయినా కొనుక్కుంటున్నారు. కార్మికులకు కర్మాగారాల యజమానులే సరకునేకరించి కొనుచున్నారు. మధ్యతరగతివారికే చాలా యిబ్బందిగా నుంది. కనుక అట్టివారికి హోటల్సు చాలా అవసరమనిరి.

ఎగుమతుల నిషేధం

కలకత్తా, జనవరి 6:—

"ప్రస్తుతపు ఆహారపదార్థలేమి యింకను కొనసాగినచో యీదేశంనుండి విదేశాలకు 1948 మార్చి తరువాత పూర్తిగ నిలిపివేయబడును." అని ఎన్. ఆర్. సర్కారుగారు భారతీయ వాణిజ్యసంఘంవారితో ముచ్చటించుచు చెప్పిరి.

"సింహళమునకు మధ్యప్రాచ్యమునకు ప్రస్తుతం బియ్యం ఎగుమతి చేయబడుచున్నవి. సింహళానికి నెలకు 12000 టన్నులు మదరాసునుండి పోతున్నవి. పరిస్థితులీలాగేయుంటే యీ యెగుమతి పూర్తిగ నిలిపివేయబడును. ఇదివరకు మాటయిచ్చేము కనుక యింతవరకు సింహళానికి సప్లయి తగ్గించుట ఆలసించితిమి. తినుబండారాన్యానికి రవాణాసౌకర్యాలు ముందిచ్చుటకు యేర్పాటుచేయబడెను. విదేశఫర్నులకు కంపెనీలకు ముడిపదార్థాల ఎగుమతి గుత్తహక్కు లొసంగబడినవి. వాటిని తొలగించుటగూర్చి ప్రభుత్వంవారు శ్రద్ధగ ఆలోచిస్తున్నారని సర్కారుగారు తెలిపిరి.

గుడ్డల కరవు

ఢిల్లీ, జనవరి 6:—

భారతీయ వాణిజ్యసంఘముల ఫెడరేషను కార్యవర్గంవారు దేశంలో వస్త్రముల ఉత్పత్తి తగ్గిపోయినందున ప్రజలకు కలిగిన యిబ్బందిని తొలగించుటగూర్చి ఇండియా ప్రభుత్వంవారికి కొన్ని సూచనలు చేసిరి. "వస్త్రాల తయారీ తక్కువగుటవలన, ధర విపరీతంగా పెరిగినందున దుర్భరస్థితి ఏర్పడినది. కనుక వస్త్రాల ఎగుమతి తగ్గించి, సైన్యంలో వస్త్రాలవాడుక వీలయినంతవరకు తగ్గించి, మిల్లులేగాక, చేమగ్గాలవారుగూడ నూలు వస్త్రాలు ఎక్కువచేయునట్లు ప్రోత్సహించి, వీలైనంతవరకు నూలుకుబదులు నార బట్టలు వాడుగల్గినచోట్లనెల్ల వాడవలసియు, ఈ సంఘంవారు సూచించిరి. వస్త్రాల వాడుక తగ్గించి ఉత్పత్తి ఎక్కువ చేయుమని ప్రచార ఉద్యమం సాగింపవలసిందిగా కోరిరి. (అ.ప్రె.)

విలియం ఫిలిప్సు నేడు కరాచీ చేరును

న్యూఢిల్లీ, జనవరి 6:—

భారతదేశములో బ్రెసిడెంటు రూజువెల్టు ప్రతినిధి విలియం ఫిలిప్సుగారు రేపు కరాచీ వత్తురనియు, శుక్రవారంనాడు ఢిల్లీలో నుందురనియు తెలిసినది.

రుమేనియాలో కుట్ర

ప్రభుత్వమును తొలగి ఐరనుగార్డులప్రయత్న

4 వేల మంది అరెస్టుచేయబడిరి

జెన్లి, జనవరి 6

రుమేనియాలో ఆంటోనెస్కు ప్రభుత్వాన్ని పడగొట్టుటకు ఐరనుగార్డుల కుట్ర బయల్పడినది. రుమేనియా పోలీసులు సుమారు 4000 మందిని అరెస్టు చేసినట్లు బుకారెస్టువార్త తెల్పుచున్నది.

ఐరనుగార్డుల నాయకుడుగ నుండు హోరియా సిమాగారు, తిరుగుబాటు నడిపి జర్మనీనుండి వస్తువుండగ, ఇటలీలో అరెస్టు చేయబడిరి.

ప్రాంతప్రధాని రయిషునాయకుడు యసుమంగారుకూడ అరెస్టు చేయబడెను. ఈతను 69 సం॥ వృద్ధుడు. రష్యాపై దాడికి రుమేనియా సేనలను పంపుట కిష్టంలేదు.

బుకారెస్టు నగరంలో అన్ని ముఖ్యస్థలములందు మరఫిరంగు లమర్చి జర్మను ఇటలీ రుమేనియను సైనికదళాలు కాపుకాయుచున్నారు. పబ్లికు భవనాల రాత్రి 11 గం. మూసివేస్తున్నారు. దారిపోయేవారందరిని పరిహద్దులవద్ద తనిఖీ చేస్తున్నారు.

లీహాంగు ఆక్రమణ

(*)

చైనాసేనలు నగరాన్ని ఖాళీచేసిరి

షాంచెంగ్‌వద్ద తీవ్ర పోరాటం

చుంకింగ్, జనవరి 6:—

జనవరి 2 వ తేదీ రాత్రి జపానీయులు లీహాంగును పట్టుకొన్నారని వార్తను తెలిపిన యీనాటి రాత్రి చైనీయ ప్రకటన షాంచెంగుకు పరిసర ప్రదేశములలో తీవ్రయుద్ధం జరుగుచున్నదని కూడా తెలిపెను.

చైనీయులు లిహాంగును ఖాళీచేసిరి

ఆస్ట్రేలియా రాష్ట్రముయొక్క తాత్కాలిక ప్రధాన పట్టణమైన లిహాంగును చైనీయులు ఖాళీచేసినట్లు యీరాత్రి వెలువడిన చైనీయ ప్రకటన తెలిపెను.

తువాల్లు

అనేకరకరకాలలో తల్లిపరంబ, చెన్నిమలై, మధుర, కల్లిడైకురిచి మొదలైనచోట్ల వీవర్సు కో-ఆపరేటివు సొసైటీలవారిచేత ఎన్నో రకాలుగా తయారుచేయబడినవి.

నాణ్యతనమునకు, మన్నుగడకు, చౌకకు చాల పేరొందినవి.

మద్రాసు, ట్రిప్లికేను 2/38, హైక్రాస్సురోడ్డునందలి మా అమ్మకపు యెంపోరియములోను యితర మా 15 యెంపోరియములలోను అమ్మబడును.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్,

1/159, మౌంట్‌రోడ్ మద్రాసువారి ప్రకటన

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

షేరు, షేరు 1-కి రు 100/- ల చొప్పునను, షేరు 1-కి రు 100/-ల ప్రీమియముతోను, జారీచేసిన 12,000 షేర్లు పూర్తిగా చందావేయబడినవని మా బ్యాంకుసభ్యులకును, ఖాతాదార్లకును, ప్రజలకును తెలుప సంతోషించుచున్నాము. ఈ షేర్లవలన బ్యాంకుయొక్క మూలధనపుస్థితి, రిజర్వుఫండుస్థితి ఈక్రింది విధముగా నుండును.

అధికారముపొంది, జారీచేయబడి

చందా వేయబడిన మూలధనము	...	రు. 60,00,000
చెల్లింపబడిన మూలధనము ...	...	రు. 27,60,000
రిజర్వు ఫండు	...	రు. 28,00,000
జారీచేయని మూలధనము ...	...	రు. 32,40,000

మద్రాసు, 4-1-1943.

(బోర్డువారి అనుమతిని)
యస్. గోపాల అయ్యర్
సెక్రెటరీ.



సైజాన్సు డొమినియనులకు సోల్ యేజంట్లు
నేషనల్ ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

కార్పొరేషను కన్సర్వెన్సీ పశువుల డిపోలలో 1943-44 సం॥రమున ఎడ్లను సంపుటకు ఈ దిగువ కనపరచినవాటిని సరఫరా చేయుటకుగాను సీలుచేసిన కవర్లలో టెండర్లు కార్పొరేషను కమిషనరుగారిచే ప్రింటెడ్ బిడ్డింగ్సులో తమ ఆఫీసునందు 16-1-1943 సాయంత్రం 3 గంటలవరకు స్వీకరింపబడును. (1) 6,500,000 lbs పరిశుభ్రమైనదిగా నున్న ఎండువరి, (2) 1,300,000 lbs పశువులు, (3) 6,50,000 lbs గోధుమతవుడు, (4) 500,000 lbs పచ్చిబియ్యపుతవుడు, (5) 16,00,000 lbs మేత తెలకపిండి, (6) 30,000 lbs ఎర్ర పచ్చిబియ్యము, (7) 21,000 lbs ఉప్పు.

ఐటం నెం. 1, 3 లకు టెండరుఫారము, ఒక్కొక్క ఐటమునకు రు. 1/- చెల్లించి కార్పొరేషను హోల్డుఆఫీసరుగారివద్దనుండి పొందగలరు. ప్రతి టెండరుతోను, ఆ టెండరుఫారములో తెల్పబడియున్న డిపాజిటు మొత్తమును కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి ఆరసీదులు ప్రతి కార్పొరేషనుతోను పంపవలెను. 2, 3, 4, 6 ఐయిటములకు నమూనాలు పెద్ద తెల్లసీసాలలో సీలుచేసి పంపవలెను. సప్లయి చేయబోవు ఉలవలరకము, గోధుమతవుడు లేక పచ్చిబియ్యపుతవుడు రకములుకూడ తెల్పవలెను. టెండరుదారు తమ స్వంత ఆస్తులవివరముతో తమ ఆర్థికస్థితిని తెలుపు స్టేటుమెంటు కూడ పంపవలెను.

ప్రింటెడ్ బిడ్డింగ్సు, 6-1-1943. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

మహాసూర్యావర్తి
వైద్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

ఎముకల విరుగుళ్లు, పక్షవాతములు, కీళ్లనొప్పులు, బెణుకులు, వ్రణములకు పైపూత మందు.
సౌభాగ్యతైలము (పుష్పరాగ) తైలము
వెల రు. 1-4-0.
సౌశల్యకరణి డిపో, కాళ్వేటి నగరం P. O. (చిత్తూరుజిల్లా).

సుగంధమే
స్త్రీల సమ్మోహనాస్త్రము. ఈ మధురమైన సెంటును వాడి చూడుడు.
ఒట్టో డిల్ బహార్
(రిజిస్టర్డు.)
మీ చేతిరుమాలుపై కొద్దిగా వేసుకుంటే దాంతో సీపటివరకు నిర్మలంగా వుంటుంది. పువ్వులలోనుంచి తీసిన సీసాలలో పట్టబడును. దాని సుగంధం జెట్టిగావుండదు. మధురంగాను, సున్నితంగాను వుంటుంది. ఎప్పుడు ఒక్క సీసా కొనిచూస్తే, మళ్లీ మళ్లీ వదల్లేరు.
దానిలో మద్యసారమేమీలేదు. కేవలం పువ్వుల్లోంచే తయారుచేయబడింది. మీ భార్యానికి గాను సారంతీసి చిన్న సీసాలలో పట్టబడినది. వెల ¼ ఔన్సు రూ. 1-4-0. డ్రాం అ. -/14/- సెంటెడ్ కార్డులు రు అ. 10/-.
సోల్ ఏజెంట్లు.
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి. 2.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య శు॥ ద్వితీయ
1943 సం॥ జనవరి 8 శుక్రవారం
శు॥ ద్వి ప 2-33 శ్ర రా 11-24 వర్జ్యం రా 2-57 మొ 4-27 కు.
శు॥ తృతీయ జనవరి 9 శనివారం
శు॥ తృ ప 12-22 ధ రా 9-58 వర్జ్యం లె 4-37 మొ 6-8 కు.

ఆంధ్రపత్రిక
1943-వ సం॥ జనవరి 7 తేది
గురువారము

రష్యను విజయాలు

రెండు మూడు వారాలుగా తక్కిన రణరంగాల్లో యుద్ధం తాత్కాలింగా కొంత స్తంభించినట్టు కన్పించినా, రష్యారంగం నుంచి మాత్రం రోజురోజుకూ ఉత్సాహకరమైన వార్తలు వెలువడుతూనే వున్నవి. ఉత్తర, దక్షిణ, మధ్యరంగాలు మూడింటియందునా రష్యన్ విజృంభణానికి తట్టుకోలేక జర్మను సైన్యాలు వెనుకకు తగ్గుతున్న మాట వాస్తవం. ఒక్కటొక్కటిగా రష్యనులు జర్మనుల చేజిక్కిన తమ ముఖ్యపట్టణాలను తిరిగి వశపరచుకుంటున్నారు. ఉత్తర రంగంలోని వెలుకిలూకియున్నూ, కాకసస్ లోని మాజ్ డాక్ పట్టణమున్నూ రష్యనుల స్వాధీనం కావటం ప్రత్యేకించి చెప్పదగిన విజయాలు. వీటికితోడు కాకసస్ ప్రాంతానికి ముఖద్వారమైన నాల్చిక్‌ను కూడా రష్యనులు జయించారన్న నిన్నటివార్త మిత్రరాజ్యాలవారందరికీ అత్యంత సంతోషం కలిగించకమానదు. మూడు ముఖ్యపట్టణాలనూ, మరికొన్ని ప్రధానరైల్వే కేంద్రాలనూ కోల్పోవటమే కాక, జర్మనులు అసంఖ్యాకమైన ఆయుధపరికరాలనూ, అనల్పమైన యుద్ధసామగ్రినీ రష్యనుల కప్పగించి పలాయనం చిత్తగిస్తున్నారు. ఒక్క ఉత్తర కాకసస్‌రంగంలోనే డిసెంబరు 24 మొదలు జనవరి 4 తేదివరకు 11,000 మంది జర్మను సైనికులు గాని, ఆఫీసరులుగాని హతులైనారు.

వీటికితోడు స్టాలిన్‌గ్రాడు ప్రాంతంలో 22 జర్మను డివిషనులు, అనగా దాదాపు 200,000 జర్మను సైనికులు రష్యనులచేత చుట్టుముట్టబడివున్నారు. జర్మనులు ఇదివరకనేకసార్లు ఇలాంటి విషమఘట్టాల్లో నుంచి తప్పించుకొని బయటబడిన మాట యథార్థమే ఐనప్పటికీ, టిమొషెంకో పన్నినవ్యూహం జర్మనులకు ప్రస్తుతం ప్రాణసంకటంగా పరిణమించిందని చెప్పవచ్చు. రష్యాలో అక్షరాజ్యసేనలు మొత్తం 200 డివిషనులు వుండవచ్చునని అంచనా వేయబడింది. ఈ 200 లోనూ జర్మను డివిషనులు మాత్రం దాదాపు 170 వుండవచ్చునని రణవ్యాపారపరిణుతు వూహిస్తున్నారు. ఇంత గొప్ప సైన్యంలో 20 డివిషనులు ఎనిమిదోపాలు కూడా లేనప్పటికీ, వీటిని కోల్పోవటం చేత హిట్లరు కత్తి మొక్కపోయినట్టే భావించవచ్చు. ఇదే వేగంతో రష్యనులు ముందుకు విజృంభించినట్లయితే రాష్ట్రాఫ్‌కు ఉపద్రవం తప్పదు. జర్మను లోకమాత్రాన రాష్ట్రాఫ్‌ను రష్యనుల చేతబడనీయక, ఏవిధంగానైనా దానిని సంరక్షించటానికి ప్రయత్నిస్తారని సులభంగా వూహించవచ్చు. కాని, రష్యనులపట్టుదలకూ, వారి సమరోత్సాహానికీ అసాధ్యమైనదేదీ లేనట్టు తోస్తుంది. పైగా రష్యనులు ఏమి సాధించినా ఈ శీతకాలం ముగిసేలోపలనే సాధించాలి. ఈ లోపల జర్మనీకి తిరుగుదాడి చేసే సామర్థ్యం కలిగేటట్టు కనిపించదు. శీతకాలం దాటితేనే గాని తిరుగుదాడి ప్రారంభం కాదన్నముక్క హిట్లరు నోటినుంచే వెలువడింది. కాని, అంతవరకూ జర్మనులు తమస్వాధీనంలో వున్న దేశాన్ని కాపాడుకోటానికి విశ్వప్రయత్నం చేసి తీరుతారు. హిట్లరీలో పలబహుళా ఇతర రంగాలలో తన కనుకూలపరివర్తన లేవైనా జరగవచ్చునని ఆశిస్తూ వుండవచ్చు. మిత్రరాజ్యాలు అలాంటి ఆకస్మికసంఘటనలకు అవకాశం కలగజేయకుండా చూట్టమూ, ఇదే సమయంలో రష్యాకు సర్వవిధాలా తోడ్పడటం చాలా అవసరం. సోవియటు యూనియన్ అధ్యక్షుడు యం. కాలినిన్ జార్జిచక్రవర్తికి కొత్తసంవత్సరసందేశం అంపుతూ 'రష్యాయుద్ధంలో బ్రిటిషువారు ఎక్కువగా తోడ్పటంవల్ల విజయం నిశ్చయ'మని భావగర్భితమైన మాట అని వుండటం ఈ సందర్భంలో గమనించదగిన విషయం.

బియ్యపు సరఫరా

కడచిన నాలుగువారాలలోనూ వారానికి రమారమి 1200 టన్నుల బియ్యం మద్రాసు నగరంలోకి దిగుమతి అవుతున్న వనిన్నీ, ప్రభుత్వం వారు బెజవాడ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన 9500 టన్నులకుగాను 4800 లు ఈ వరకే మద్రాసుకు చేరిన వనీ, తక్కినవి పదిరోజుల లోపల దిగుమతి కానున్న వనీ తెలుస్తున్నది. బియ్యం సరఫరా విషయంలో కొన్ని రోజుల కిందట ఏర్పడిన క్లిష్టస్థితి కొంతవరకు తగ్గిపోయినమాట యథార్థమే గాని ఇప్పటికీ ప్రజలందరకూ, అన్నిచోట్లా చౌకధరకు బియ్యం లభించటం లేదు. అందుచేతనే కార్పొరేషను ఉద్యోగస్థులకుగాను నగరంలో ప్రత్యేకం బియ్యపుడిపోలను కొన్నిటిని నెలకొల్పవలెనని 12 తేది కార్పొరేషను సభలో ఒక తీర్మానం ఉపపాదింపబోతున్నారు. కార్పొరేషను ఉద్యోగస్థులకే గాక ప్రజలు యావన్మందికీ ఈ వెలకు అన్నిచోట్లా బియ్యం లభించేట్టు అధికారులు చూడటం చాలా అవసరం.

ఒక్క బియ్యం విషయంలో ప్రజల ఇబ్బంది కొంత గడిచినప్పటికీ, తక్కిన ఆహారవస్తువుల వెలలు అపరిమితంగా పెరిగిపోతున్నవి. ఈ పెరుగుదలను అరికట్టడం అవసరమని మద్రాసు కలెక్టరు మాస్టర్‌మన్‌గారే నిన్న ఒక సభలో ప్రసంగిస్తూ వొప్పుకున్నారు. ప్రజాప్రతినిధుల సహకారం లేంది ప్రభుత్వం వారి వల్లనే ఈ పని కొనసాగటం కష్టమని ఇంతవరకు అనుభవంవల్ల తేలింది. ప్రభుత్వం వారింతటనైనా ఈ విషయంలో అధికారేతరులైన ప్రజాప్రతినిధుల సహకారాన్ని పొందుతారని ఆశిస్తున్నాము.

బొంబాయిలో బాంబుల ప్రేలుడు

జెస్సూరులో పోలీసు కనిస్టేబులకు శిక్షలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 6:—

బొంబాయి నగరములో కోట ప్రాంతములో పోలీసు సూపరింటెండెంటు కచేరి వద్ద మొన్నరాత్రి వకబాంబు ప్రేలినది. పోలీసువారు 15 మందిని అరెస్టుచేసిరి. వీరిని రిమాండులో నుంచవలెనని నిన్న ఎస్ప్లనేడు పోలీసుకోర్టులో రాజధాని మేజస్ట్రేటు ఉత్తరువు చేసెను.

పెట్రోలు పంపువద్ద బాంబు

బొంబాయి నగరములో వరాలీలో వక పెట్రోలు పంపువద్ద నిన్న నొకబాంబు కనబడెను. అది ప్రేలలేదు. దానిని పోలీసువారు తీసుకొనిపోయిరి.

కుట్టుదుకాణములో బాంబుప్రేలుడు

బొంబాయినగరములో ఒక కుట్టుపని వారి దుకాణములోనికి నిన్నరాత్రి ఎవడో ఒకడు ఒకనాటుబాంబును విసరెను. అది ప్రేలినదిగాని నష్టమేమియును కలుగలేదు.

తిరుగుబాటొనర్ప ప్రోత్సహించిన పోలీసులకు శిక్షలు

కలకత్తా, జనవరి 6:—

"బెంగాలురాష్ట్రంలో జెస్సూరు నగరమున 15 మంది కనిస్టేబులు తమ పరిసరముల సంచులను విసరివేసిరి. తిరుగుబాటు చేయవలెనని యితరకనిస్టేబులనుగూడ ప్రోత్సాహపరచిరి. వీరు రిజర్వుశాఖలో ఒక యిన్‌స్పెక్టరును, ఒక సబు యిన్‌స్పెక్టరును మరికొంతమంది పోలీసు ఆఫీసరులను కొట్టిరి. అని వీరిమీద పెట్టబడిన కేసులను జెస్సోరు జయిలులో స్పెషలు మేజస్ట్రీటు ఎస్. ఎన్. సేనుగారు విచారణచేసిరి. ముద్దాయిలు 15 మందికిని చెరిరెండేళ్లు కఠినశిక్షను వేసిరి.

నౌగాంగుజిల్లాలో అరెస్టులు-శిక్షలు

నౌగాంగు, జనవరి 6:—

ఆసాము రాష్ట్రములో నౌగాంగుజిల్లాలో అల్లరులు ప్రారంభమైనది మొదలు నేటివరకు అల్లరులలో పాల్గొన్నందుకు మొత్తము 870 మందిని పోలీసువారు అరెస్టుచేసిరి. వీరిలో 330 మందికి శిక్షవేయబడెను. 102 మంది వదలివేయబడిరి. ఆసాము అసెంబ్లీలో సభ్యులుగానున్న కాంగ్రెసువారికి ముగ్గురికిని గూడ శిక్షవేయబడెను.

ఈ జిల్లాలో మొత్తము 67000 రూపాయల సమష్టిజుల్మానా వేయబడెను. దీనిలో 48000 రూపాయలు వసూలైనది.

గుజరాతులో పాఠశాలకు నిప్పు

అహమదాబాదు, జనవరి 6:—

గుజరాతులో అహమదాబాదునకు 9 మైళ్లమారములోనున్న సనందులో గుజరాతీ పాఠశాలకు ఎవరో నిప్పుపెట్టిరి. పోలీసువారు మంటలను చల్లార్చిరి. ఒకనిని అరెస్టుచేసిరి.

రెడుపర్టు వాలంటీరుల అరెస్టులు

పెషావరు, జనవరి 6:—

ఈనెల 4 వ తేదీని కొంతమంది రెడుపర్టు వాలంటీరులు మామూలు ప్రకారము పికెటింగుచేయుటకు సరిహద్దు రాష్ట్రములో పెషావరులో సెషన్సుకోర్టువద్దకు వచ్చిరి. వారి నందరిని పోలీసువారు అరెస్టుచేసిరి.

బాంబుప్రేలుటవల్ల కనిస్టేబుకు గాయములు

అహమదాబాదు, జనవరి 6:—

"గుజరాతులోని కయిరాలో ఒక పోలీసు స్టేషను వద్ద ఒకబాంబు ప్రేలినది. వక కనిస్టేబుకు గాయములు తగిలెను. పోలీసువారు ఎనిమిదిమందిని అరెస్టుచేసిరి" అని అహమదాబాదులో వక పత్రికలో వకవార్త ప్రకటింపబడెను.

డెజ్బెల్ అజే ఆక్రమణ

ట్యునీసియాలో బ్రిటిషు సేనల విజయం

లండను, జనవరి 6:—

ఉత్తర ఆఫ్రికాలో మిత్రసేనల యుద్ధకార్యాలయప్రకటన ఇట్లు వెలువడుచున్నది.

బ్రిటిషుసేనలు నిన్న మెటూరుకు పశ్చిమమున సుమారు 15 మైళ్ల దూరమున శత్రువును ఒక ముఖ్య ఉన్నత స్థానమునుండి తరిమివేయుటకు దాడి జేసెను. మన సేనలు జర్మనులను కొన్ని ముఖ్యమైన కొండలనుండి తరిమివేసి అక్కడ మిగిలిన శత్రుసైనికులను హతమార్చుచున్నవి. డెజ్బెల్ అజేను బ్రిటిషుసేనలు ఆక్రమించుకొనెను

పత్రికలపై ప్రతిక్రియ

ప్రభుత్వము అడ్వర్టైజుమెంటులు యివ్వరు

మదరాసు, జనవరి 7:—

నూతనవత్సర బిరుదుల పట్టికను ప్రకటించని పత్రికలన్నింటికి ప్రభుత్వమువారి అడ్వర్టయిజుమెంటులు యివ్వరాదని మదరాసు ప్రభుత్వమువారు వివిధశాఖలవారికి ఉత్తరువులు చేసినట్లు తెలియుచున్నది.

చిత్తూరులో విలేఖరుల సౌకర్యముల రద్దు

చిత్తూరు, జనవరి 6:—

చిత్తూరుజిల్లా కలెక్టరు నేడు యిటుల వక ప్రకటన చేసెను.

"నూతన సంవత్సర బిరుదముల పట్టికలను ప్రకటించనట్టి పత్రికలకు చిత్తూరులో విలేఖరులుగా నున్న వారికిదివర కియ్యబడిన సౌకర్యము లన్నియును యిప్పుడు రద్దుచేయబడెను. ఇటుపైని వీరితో అధికారులు సంభాషించరు. పత్రికలవారి సభలకు వచ్చుటకు వీరికి చీట్లు పంపబడవు.

మద్యపాన నిషేధచట్టం

నివేదం సైనికులకువర్తింపదు

మదరాసు, జనవరి 6:—

మదరాసు దొరతనమువారిటుల ప్రకటించిరి:—

1937లో చేయబడిన మదరాసు మద్యపాననిరోధచట్టము అమలులో నున్న జిల్లాలలోనుంచబడినట్టి సేనలలోని సైనికులకున్ను ఆ జిల్లాలగుండా చెళ్లునట్టి సైనికులకున్నూ ఆ సేనలకు సంబంధించిన వైద్యశాఖవారికిని యితర పరివారమునకును యీ చట్టము వర్తించదు. 1937 చట్టమునకు 1942 లో ఏడవసవరణ చేయబడెను. దీనిలో నిటులనున్నది. ఇట్టి సేనలలోనివారికి సారాను యితర నిషావస్తువులను విక్రయించుటకు అధికారులచే నియమించబడిన దుకాణదారులకును వారి నవుకరులకును కల్లు కావడులను కల్లుదుకాణములకు తీసుకొని వెళ్లువారికి 1937 చట్టలోని నిబంధనలు వర్తించవు. 1937 చట్టము యిపుడు సేలము, కడప, చిత్తూరు, ఉత్తర ఆర్కాటుజిల్లాలలో అమలులో నున్నది. దేశరక్షణ నిమిత్తము సేనలను యీజిల్లాలలో నుంచవలసియుండును. లేదా, సేనలు యీ జిల్లాలమీదుగా రాకపోకలను సలుపవలసి యుండును. ఈ చట్టములోని నిబంధనలు బ్రిటను రాజుగారి సేనలకును వీరికి సహాయము చేయుచున్న సంస్థానముల వారి సేనలకును గూడ వర్తించగూడదు గనుక మదరాసు గవర్నరుగారు 1937 చట్టములో నిపుడీ సవరణను చేసిరి.

మదరాసు నీటినష్టము

కార్పొరేషను తీర్మానం

మదరాసు, జనవరి 7:—

మదరాసు నగరంలో యింట్లకొళాయిలందు నీరు ఉదయం 5-30 గం॥ నుండి 10-45 గం॥ సాయంకాలం 4-8 గంటల మధ్య మాత్రం వదలుచున్నారు. ఈ సప్లయి ఎక్కువచేసి ఉదయం 4-30 గం॥ మొదలుకొని 11-30 గం॥ వరకున్ను సాయంకాలం 3-30 గం॥ మొదలుకొని 8-30 వరకు నీరివ్వవలసిందిగా మొన్న సాయంకాలం కార్పొరేషను సంఘసభలో తీర్మానించబడెను. ఇట్లా ఘంటలు మార్చాలని దాసోదరం నాయుడుగారు తీర్మానం ప్రతిపాదించిరి. కమీషనరుగారు మాట్లాడుచు, ఎర్రచెరువులో 42 అడుగుల నీరున్నా, 27 అడుగులపైనే కుళాయిలలోనికి ప్రవహించును. గనుక 15 అడుగులున్నప్పే లెక్కనియు, యీ రీతిగా హెచ్చించిన దినానికి 130 లక్షల గాలనుల నుండి 170 లేక 180 లక్షల గాలనుల వరకు పెంచ నీటి ఖర్చు పెరుగుననియు తర్వాత నెలలలో చాలక పోవునని యు చెప్పిరి. తీర్మానంపై దీర్ఘమగు చర్చ జరిగినానిక ఆమోదించబడెను.

ఉద్యోగుల మార్పులు

వ. వెల్లారావుగారు సెలవునుండి రాగానే శ్రీకాకుళం స్పెషలు డిప్టీకలెక్టరుగ నియమింపబడిరి. ఆర్. ఎన్. ఎతిరాజులు నాయుడుగారు ఒంగోలునుండి ప. గోదావరిజిల్లా స్పెషలు డిప్టీకలక్టరుగా నియమింపబడిరి.

బి. ఆర్. హనుమంతరావుగారు గుంటూరుజిల్లా ఆరోగ్యశాఖాధికారిగ నియమింపబడిరి.

లెఫ్. కర్నలు, జె.ఎం.స్కిన్నరు, మదరాసు జనరలు ఆస్పత్రి అడిషనలు సూపర్నెంటుగ నియమింపబడిరి.

ఎస్. రాజారావు నాయుడుగారు, వ. ఆర్కాటునుండి నెల్లూరు జనరలు డిప్టీకలెక్టరుగా నియమింపబడిరి.

ఎ. కలీలిగారు, ఐ. సి. ఎస్., ఫిబ్రవరి 2 వ తేదీ వరకు సెలదొసంగబడిరి.

డి. సుబ్బరావుగారు చోడవరం జిల్లా మునసబుగ నియమింపబడిరి

10 వేలకోట్లడాలర్లు

రాబోవు సంవత్సరము అమెరికాయుద్ధవ్యయము

వాషింగ్టను, జనవరి 6:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

యుద్ధములో యితర దేశములు ఖర్చుపెట్టుచున్న ధనమునకు మూడురెట్ల ధనము యుద్ధమునకుగాను మంజూరు చేయవలెనని ప్రభుత్వమువారి ఆదాయ వ్యయపట్టికను నివేదించు సమయమున, సోమవారమునాడు ప్రెసిడెంటు రూజువెల్టు కాంగ్రెసువారిని కోరగలడు. ఈ ఆదాయ వ్యయపట్టికను రేపు శుక్రవారమే కాంగ్రెసుకు నివేదింపవలసియుండెను. కాని సోమవారమువరకు ఆపుచేయబడినట్లు ప్రసిడెంటు రూజువెల్టు కార్యదర్శి ఎర్లీ సీఫెనుగారు చెప్పిరి.

1943 సం॥తో ప్రారంభమగు ఆర్థిక సంవత్సరమునకు 10 వేల కోట్ల డాలర్లు ఖర్చుచేయు ప్రభుత్వమువారుద్దేశించుచున్నారు. ఇప్పుడు జరుగుచున్న సంవత్సరములో 7 కోట్ల 80 లక్షలు మాత్రమే ఖర్చగుచున్నది. రాబోవు జులైమాసములో అమెరికా యుద్ధప్రయత్నము అత్యంతాభివృద్ధిగాంచు సమయమున అమెరికా యందలి ధనికులకు, మధ్యరకపు ప్రజలకు భారము హెచ్చును.

యుద్ధ విలేఖరులు

భారతీయులనుగూడ చేర్చుకుందురు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, జనవరి 6:—

భారతీయయుద్ధవిలేఖరు లెందుకు లేరు? ఈ విషయమున సైనిక కేంద్రస్థానమున వినారింపగా బ్రిటిషు, అమెరికను, చీనా, ఆస్ట్రేలియనులందరు విదేశీయులు. యుద్ధవిలేఖరులగ చేరివప్పటికి భారతీయులు చేరలేదనియు, యుద్ధవిలేఖరులగ యుద్ధరంగాలకు పోయి వ్రాయదలచినవారు రిజిష్టరు చేయించుకుంటే, యితరుల కిచ్చిన సౌకర్యము లన్ని యివ్వబడుననియు తెలియుచున్నది.

బార్మా కాందిశీకుల గూర్చి నివేదిక

బర్మానుండి ఇండియాకు మరలివచ్చిన వారి స్థితిని గూర్చి భారత శాసనసభలో ఒకదినం చర్చించుటకు అనుమతించెదరని తెలియుచున్నది. ఎంతమంది వచ్చిరో, వారికి ప్రభుత్వంవారు ఎటువంటి సదుపాయాలు చేసిరో తెలుపు ఒక నివేదికను తయారు చేయ ఎ. కె. చందాగారిని (బెంగాలు) ప్రత్యేకోద్యోగిగ ప్రభుత్వంవారు నియమించిరి. వారి నివేదిక శాసనసభ్యుల కొసంగబడును.

టర్కీనుండి భారతదేశమునకు పత్రికా ప్రతినిధుల రాయబారము

న్యూఢిల్లీ, జనవరి 6:—

ప్రముఖులగు పత్రికా ప్రతినిధులతోను, పార్లమెంటు సభ్యులతోను కూడిన రాయబారవర్గ మొకటి ఇండియా ప్రభుత్వమువారి ఆహ్వానముపై త్వరలో భారతదేశమునకు రానున్నది. ఇందులో పత్రికాప్రతినిధి సంఘాధ్యక్షుడగు మాన్సిర్ అటయాగారును ప్రముఖులగు మరి 5 గురు పత్రికాప్రతినిధులు నుందురు.

రూజువెల్టు - సికొరస్కి సంభాషణలు

వాషింగ్టన్, జనవరి 5:—

బ్రిటను తిరిగివచ్చుటకు పూర్వము పోలెండు ప్రధాని జనరల్ సికొరస్కీగారు ప్రెసిడెంటు రూజువెల్టును కలిసికొని మాట్లాడిరి. యుద్ధమునకును, ఇతర ముఖ్య సమస్యలకును సంబంధించిన ముఖ్యవిషయములను గూర్చి కొన్ని వారములనుండియు జరుగుచున్న సంభాషణలు చాల సంతృప్తికరముగా నుండెనని జనరల్ సికొరస్కీగారు చెప్పిరి.

సానాన్‌దాలోజపానీయుస్థావరమును మిత్రసేనలు సమీపిస్తున్నవి

లండన్, జనవరి 6:—

న్యూగినీలో మిత్రసేనలు సానాన్‌దా ప్రదేశమందలి జపానీయ స్థావరమును సమీపిస్తున్నవని నైరృతి పెసిఫికు యుద్ధకార్యాలయప్రకటన వెలువడుచున్నది.

మైసూరులో జవహరలాలు ఫిల్ము ప్రదర్శన నిషేధం

మైసూరు, జనవరి 6:—

"పండిత జవహర్‌లాలు నెహ్రూగారు చీనా బర్మాదేశములకు వెళ్లుటను గురించి తీయబడిన ఫిల్ము మైసూరు సంస్థానములో యెక్కడను ప్రదర్శించగూడదు" అని మైసూరు సంస్థానము అధికారులు ఉత్తరువు చేసిరి

జనరల్ గిరాడ్ పర్యటనము

సైనికవ్యవస్థను తనిఖీచేయునుద్దేశ్యము

డాకర్, జనవరి 6:—

ఫ్రెంచి పైకమిషనరగు జనరల్ గిరాడు ఆల్జీరియానుండి డాకరువచ్చి, ఫ్రెంచి పశ్చిమఆఫ్రికా గవర్నరు-జనరలను బాయిసనుతో సహా పర్యటనము గావించుచున్నాడు. ఈ పర్యటనములో సైన్యములను తనిఖీ చేయుట జనరల్ గిరాడు ఉద్దేశ్యము ఫ్రెంచిభూమిలో నెచ్చటైనను తన్ను కలిసికొనవలెనని జనరల్ డీగాలు గావించియుండిన సూచనకును ఈ పర్యటనమునకును సంబంధమేమియు లేదనియు, సైనికవ్యవస్థను పరిశీలించుటకు ఈ పర్యటనము జరుగుచున్నదనియు రాయిటర్ 'రాజ్యాంగ విలేఖరి తెలుపుచున్నాడు. సెంగాలీసు తెల్లప్పుడు ప్రథమశ్రేణిలో పోరాడు సైనికులని ఆయన చెప్పుచున్నాడు.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

30 మైళ్ల విస్తీర్ణము గల నాల్చిక్ లోయలో బంధింపబడిన శత్రుసేనల స్థితి జాలిపుట్టించుచున్నదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

కాకససులో మొత్తం 1½ లక్ష శత్రుసేన కలదని లెక్కవేయబడినది.

హిట్లరు అవివేకము

స్టాలిన్‌గ్రాడును పట్టుకొనక ముందె దక్షిణమున కాకససురంగములో పలికి తన సేనలను హిట్లరు చొప్పించుట అవివేకము. స్టాలిన్‌గ్రాడు పట్టుపడునని అతనను కొనెను. కాని అట్లు జరగలేదు. స్టాలిన్‌గ్రాడులో రష్యనులు స్థిరపడి కాకససులో ప్రవేశించుచున్నారు.

కాకససు తూర్పు భాగమున నాల్చిక్-మజ్దాకు ప్రదేశమున తప్ప వేరెచ్చటను జర్మను రక్షణలు బలముగా నున్నట్లు కనబడవు.

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడుకు వైరృతిగా కాటల్నికోవోకు సమీపమునున్న సిమిలియాన్స్కయాను జర్మనులు ఖాళీచేసి పారిపోయిరి. పదమరగా మలుపుతిరుగు డాన్‌నదిని దాటుట ఇచ్చట సులభము. కాటల్నికోవోకును సాల్స్కుకును మధ్యగల రెమాంట్నయా-జిమొవ్స్కి ప్రదేశంలో రష్యను సేనలకు ప్రతిఘటనము మెండుగానున్నది. జర్మనులు ఇచ్చటికి క్రొత్తసేనలను తీసికొని వచ్చిరి. కాని సిమిలియాన్స్కయా రష్యనుల వశమగుటవల్ల అచ్చటినుండి దక్షిణముగా ఇచ్చటికి క్రొత్త రష్యనుసేనలు రాగలవు. కలాచ్ ప్రదేశమునుండికూడ రష్యను సేన వచ్చుచున్నది. జర్మను తిరుగుదాడు లింతవరకు ఫలించలేదు. వారి రక్షణ లాకచోట శిథిలమైనవి.

కలాచ్ ప్రదేశంలో శత్రుసేన చెదరిపోవుట

స్టాలిన్‌గ్రాడుకు వైరృతిగా కాటల్నికోవో ప్రదేశములో స్థితిగతు లీతీరుననుండెగా, స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున కలాచ్ ప్రదేశములో జర్మను సేన చెదరి నలుమూలలకు పారిపోవుచున్నది.

డాన్ వాల్గాబంధం

డాన్ వంపుటకును వాల్గాకును మధ్య ఏర్పడిన బంధములో చిక్కిన జర్మనుసేనల చుట్టు రష్యను సైనికవలయము రానురాను బిగునవుచున్నది. రాస్టావునుండి ఇచ్చటికి జర్మను సైనికసహాయము వచ్చు అవకాశ మేమాత్రమును లేదు. మార్గము పొడుగున ముఖ్యస్థలములను రష్యనుసేన లాక్రమించెను.

స్టాలిన్‌గ్రాడులో

స్టాలిన్‌గ్రాడు నగరమువద్దగల ఒక ముఖ్యమును కొండనుండి జర్మనుసేన వెడలిపోయెను. దీనిపైనుండి నగరముపై వాల్గానది బడ్డు వరకుగూడ జర్మనులు ఫిరంగిగుండ్లు ప్రేల్చుచుండిరి. దీనిపైనుంచి మాచిన నగరములో రష్యనుసేనల సన్నాహములు వారికి కనుపించుచుండెను.

స్మాలెన్స్కు రంగం

స్మాలెన్స్కు రంగంలో లెనిన్‌గ్రాదు నుండి వైటెబ్స్కుమీదుగా యూక్రేనులోని కీవువరకు ఉత్తరదక్షిణములుగాపోవు రైలుమార్గమున గల నెవెలును రష్యనులు చుట్టుముట్టగల స్థితిలో నున్నారు. ఒక ముఖ్యమైన రక్షణస్థానమును పట్టుకొనిరి. రెజెవు వెలికీయ్యాకీల మధ్య రష్యను దైవు బాంబు విమానములు జర్మనులను భీతులుగ నొనర్చుచున్నవి. వాతావరణ మెట్లున్నను ఈ విమానములు నిరాటంకముగా ఎగురగలవు.

కడుపులో నొప్పులు మంటలు!

భోజనానంతరం బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' బిళ్లలను నీళ్లు కొద్ది దూర్దమునుగాని సేవించుటో యీ నొప్పులన్నియు వెంటనే మటుమాయమగును. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' పీకడుపులోని బాధకు కారణమైన అధిక ఆమ్లమును అంతమొందించును అది గుండెమంట, కడుపుబ్బరము, భోజనానంతరం కడుపులబరువు, రదితర జీర్ణకోశ బాధలను త్వరలో పోగొట్టును. కిమిద్దు లందరివద్దను, ఫార్మసీలోను, బిళ్లలు, దూర్దము దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

No. S. I. 1

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ దిగువ తెలిపిన రేట్లప్రకారము యివ్వబడును.

1 సం॥ము సాలుకు 2¾%
2 సం॥లు సాలుకు 2½%

సంవత్సరములోపు కాలవ్యవధిగల డిపాజిట్లమీది రేట్లకు వ్రాసి తెలిసికొనవచ్చును.

నీలు చేసిన గుడ్డసంచులలో శుభ్రముగా నుండును.

Stanes

స్టేన్సు

శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి కాఫీ

మా నీలువేయబడిన గుడ్డసంచి ప్యాకింగువలన, శుభ్రమైన కాఫీ విత్తులను సప్లయిచేయుకలుగుచున్నాము. మంచిది, పగిలిపోవు. మొత్తము తూకములో సరిగానుండును. మీరు స్టేన్సుకు ఆర్డరుయిచ్చినచో, మోసపోరు. మీరు మంచి కాఫీని పుచ్చుకొనదల్చిన, దాపుననున్న స్టాకిస్టులవద్ద 3 లేక 7 పౌనుల సంచిని కొనుడు 10 పౌన్లు, 30 పౌన్లు గోని సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయికి దక్షిణపు వైపునను గల యే రైల్వేస్టేషనులవద్ద కైనను ప్రత్యేకముగా ఉచితముగా డెలివరీచేయబడును

30 పౌ॥ బస్తాలు సరుకు ట్రెయినుద్వారాగాను, 10 పౌ॥ బస్తాలు ప్యాకింగు ట్రెయినుద్వారాగాను ఉచితముగా డెలివరీచేయుట కను ధరలను దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనుడు

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మానేజింగు ఏజంట్లు:

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,

అన్నపట్టణములలో యేజంట్లు గలరు.

మద్రాసునివాసులు ఎటు కిలాసమునకు వ్రాసుకొనుడు:

విశ్వం బ్రదర్సు,

12 అండ 13, చైనాబజారు, మద్రాసు.

రాయలసీమ జిల్లాలలో ఆహారపదార్థాలకు కరవు

ప్రొద్దుటూరుకు హైదరాబాదునుండి జొన్నలసప్లై

బెజవాడలో చిల్లరనాణ్యాలకు సోదాలు అరిస్టులు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, జనవరి 5:— జిల్లాలో ప్రబలియున్న క్షామపరిస్థితులను ప్రభుత్వదృష్టికి తెచ్చుటకును, ఆహారవస్తువుల విషయమై ప్రజలు అనుభవించుచున్న కష్టములను నివారింప తగు యేర్పాటులు చేయుటకు నిన్న సాయంత్రం కర్నూలు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో ఒక సమావేశము జరిగెను. కర్నూలు కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడగు శ్రీ పల్లె కేశవరావు, జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరగు రావుబహదూరు బి. పి శేషారెడ్డి, కర్నూలు మున్సిపల్ చైర్మను రావుబహదూరు జూటూరు రామయ్యశ్రేష్ఠి మరికొందరు హాజరైరి. కర్నూలు న్యాయవాది ఆరేపల్లె వేణుగోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ పల్లె కేశవరావుగారు సమావేశపు ఉద్దేశ్యములను తెలిపిరి.

జిల్లాలో క్షామపరిస్థితులను పరిశీలింపమదనపల్లెనుండి వచ్చిన రాయలసీమ క్షామనివారణసంఘం ఆర్గనైజరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి, బి ఏ., యల్. యల్. బి. గారు మాట్లాడుచు ప్రభుత్వమువారు క్షామనివారణ పనులలో కూడ ప్రజోపయోగకరమైన పనులకే పూనుకొనవలెననియు, రాళ్లు పగులకొట్టుట, రోడ్డు వేయు పనులు తాత్కాలికముగా ప్రజలకు పనులు కలిగించినప్పటికిన్ని స్థానికసంస్థలు రోడ్లను బాగుగా నుంచుకొనవందున ప్రజలకు శాశ్వతముగ ఉపయోగపడకపోవుచున్నవనియు తెలిపిరి.

ఆహారవస్తువులు సరిగా దొరకక ప్రజలు పడుచున్న కష్టములను శ్రీ నరసింహారెడ్డిగారు తెలుపుచు ప్రభుత్వంవారు ఆహారోత్పత్తి సరఫరాకూడ ప్రభుత్వమే యేర్పాటుచేయవలెనని తెలుపుచు అట్లు చేయనందువల్లనే ఆహారవస్తువుల ధరలు పెరిగిపోయినవనిరి.

తాత్కాలిక యేర్పాటులను గావింప ఒకసంఘం ఏర్పరుపబడెను. ఈ సంఘానికి శ్రీ పల్లె కేశవరావుగారు అధ్యక్షులుగనూ, శ్రీ వేణుగోపాలరెడ్డి కార్యదర్శిగను యెన్నుకొనబడిరి. జిల్లాలో సంచారముచేసి ప్రతి ఒక తాలూకాకు ఒక వర్కరువంతున నియమించుటకు శ్రీరామశాస్త్రి (జిల్లా రైతు సంఘం) ఆర్గనైజరుగా ఎన్నుకొనబడిరి.

బియ్యం ధర వెరుగుదల

నిన్నటివరకు రూపాయకి 2½ పళ్లు వంతున విక్రయింపబడుచున్న బియ్యము నేటి దినం 2 పళ్ళ వంతుననే విక్రయింపబడుచున్నవి. యెవరో కొద్దిమంది ధనవంతులు బియ్యము ధర హెచ్చునను భయముతో నిన్నటిరోజే 400 బస్తాల బియ్యమును కొనినందువల్ల నేటిదినం ధర పెరుగుట సంభవించినది. ఈ పట్టణములో బీదలకు జొన్నలు కొరకుట కష్టమైనను కొద్దిమంది ధనవంతుల దగ్గర జొన్నలు విశేషముగా నిలవయున్నవి.

చక్కెరవిషయమై గగ్గోలు

రెండునెలలుగా కర్నూలు పట్టణములో చక్కెరలేకయుండగా యీ నెల మొదటి తేది 90 బస్తాల చక్కెర వివిధచిల్లర వర్తకులకు పంచిపెట్టబడినది. యెవరెవరికి ఎన్ని బస్తాలు పంచిపెట్టబడినవో ప్రజలు కనుగొని సదరు అంగళ్ల దగ్గరికి పోవునప్పటికి చక్కెర అయిపోయినది-అని వార్త తెలిసినది. కో-ఆపరేటివు సొసైటివారి దగ్గరకు అందరు వచ్చి చక్కెరకొరకు అడుగగా స్థానిక అంగళ్లకు పొమ్మని స్టోర్సు కాన్యదక్షి తెలిపెను. బజారులో యెక్కడను చక్కెరలేదని ప్రజలు గోలపెట్టిరి. 1 వ తేది సాయంకాలమునకే ఆ స్థితి ఏర్పడుట చూడ, అంగడివారు ప్రజలకు యివ్వక యెక్కువ లాభములు గడించుటకు చక్కెరను దాచియుంచినట్లు తేలుచున్నది.

ప్రొద్దుటూరుకు హైదరాబాదునుండి జొన్నలు

ప్రొద్దుటూరు, జనవరి 4:— ఈ తాలూకాలో జొన్నపంట తగ్గిపోయినందున బీదలకు జొన్నలు హైదరాబాదునుండి తెప్పించి విక్రయించుటకు ప్రభుత్వమువారు యేర్పాట్లుచేసియున్నారు. ప్రస్తుతం 1760 టన్నుల ధాన్యము యీ తాలూకాకు దిగుమతి చేసికొనవచ్చునని ప్రభుత్వమువారు తీర్తరువు గావించియున్నారు. ఈ ధాన్యము వచ్చినయెడల బీదలకు యీకష్టకాలములో నిక్కిలి యుపయుక్తముగ నుండును.

మౌనసపేటలో ధాన్యములకరవు

జనవరి 5:— ఇప్పట ఆహారపదార్థములు మిసులకష్టముతో లభించుచున్నవి. వెలలు విపరీతముగా పెరిగిపోయినవి. బియ్యము రూపాయకు 8 శేర్ల వంతునను, జొన్నలు 4½ శేర్ల వంతునను మిసుల ప్రయాసతో లభించుచున్నవి.

నంద్యాల ప్రాంతమున విషమస్థితి

నంద్యాల, జనవరి 3:— ఈ ప్రాంతములందు ఆహారధాన్యమునకై కరవేర్పడి సామాన్యప్రజలు మిక్కిలి యిబ్బందిపడుచున్నారు. నంద్యాల తాలూకాయందలి నైరృతి ప్రాంతమందును, శిరువెళ్ల తాలూకాయందలి కొన్నిప్రాంతములందును, కోయిలకుంట్లతాలూకా బనగానిపల్లె సంస్థానమునందును పంటలు పండనందునను యుద్ధపరిస్థితులమూలమున ఆహారధాన్యసమస్య మరింత విషమించినది. యీ ప్రాంత ప్రజాసామాన్యమునకు ముఖ్యఆహారమగు జొన్నలుగాని, కొర్రలుగాని విక్రయమునకు లభించుటయేలేదు. ధాన్యపు నిలువలుగల వ్యాపారులును, పెద్ద భూస్వాములును పరిస్థితులు ముందెట్లుండునో యను భీతిచే తమవద్దనున్న ధాన్యాన్ని విక్రయించుటకు సాహసించుటలేదు.

జొన్నకంకుల దొంగతనం

ఈ ప్రాంతమందు కొంతవరకు పండిన జొన్నపంటను, రాత్రులందు కొందరు ప్రజలు వెళ్లి దొంగతనముగా జొన్నకంకులను చేలనుండి కోసుకొని వెళ్లుచున్నారు. అందువలన రైతులు, జొన్నకంకులు యింకా పచ్చిగా నుండినను తెక్కించక కోయించి యిండ్లకు దెచ్చుకొనుచున్నారు. బీదప్రజల ఆహారధాన్యసమస్యరోజురోజుకు విషమించుచుండుటచే మిక్కిలి అలజడి జెంది యుంటున్నారు.

విజయనగరమువద్ద భూకంపము

—(o)—

విజయనగరం, జనవరి 5:— ఈవేళ ఉదయం సుమారు గం. 9-35 లకు ఒక నెకండు కాలము భూమి కంపించెను. పెద్ద వ్రేలుడుశబ్దము వినవచ్చెను. (స్వ. వి.)

బీదల ధాన్యండిపో

ఇటీవలి బీదల ధాన్యపు డిపోయందు కొఱ్ఱధాన్యము రూపాయి 1 కి 7 పళ్లప్రకారము ఒక్కొక్కరికి ఒక పావులా ధాన్యము వంతున విక్రయింపబడుచున్నవి డిపో అధ్యక్షులను శ్రీయుత రాజా పెద్ద సుబ్బరాయుడుగారును, స్థానికాధికారును కలసి యిటీవలి విక్రయశాలలకు ధాన్యము సరఫరాజేయ, గ్రామములకు వెళ్లి ప్రయత్నములు గావించుచున్నారు.

బెజవాడలో చిల్లరనాణ్యాల స్వాధీనం

బెజవాడ, జనవరి 3:— బెజవాడలో చిల్లరదొరకుటలేనందువల్ల చిల్లర దాచబడిన దను అనుమానముతో బెజవాడ పోలీసువారు సుమారు నలుబదిఇళ్లలో సర్చిచేసిరి. కొన్నిచోట్ల ఏమీ దొరకలేదు. వెల్‌కం హోటల్ ప్రొప్రయిటరు పి. లక్ష్మణరావుగారి ఇంటివద్ద రూ 175-0-0 ల చిల్లర యున్నూ, తాడిమాపు-కీపరు రావులు రామమూర్తిగారి ఇంటివద్ద రూ 86-8-0 ల చిల్లర దొరకినట్లు తెలియుచున్నది. పోలీసువారు చిల్లరను స్వాధీనం చేసికొని పిరిబిూద కేసు చేసిరి. చిల్లర వట్టంతీసుకుని ఇచ్చుచున్నారని ఈక్రిందివారలమీద కేసుచేయబడెను. కందుల రామకోటయ్యగారి 19-11-0, నందిపాటి వెంకటనారాయణగారివద్ద రూ 16-7-9 లు, ఆలపాటి సుబ్బయ్యగారి వద్ద రూ 17-8-6 లు, మాటూరు సుబ్బారావుగారివద్ద రూ 14-9-11, చోటేలాల్‌గారి వద్ద రూ 35-0-0 ల చిల్లరలు తీసుకుని పిరలనందర అరెస్టుచేసి జామీనుమీద వదలిరి.

బందరులో సోడా, బీడి వ్యాపారస్థుల సంఘము

బందరు, జనవరి 4:— ఇటీవల రవాణాసౌకర్యములు లేకపోవడంచేత సోడాగ్యాసు, బీడి, సిగరెట్లు, చుట్టలు వగైరా సరకులు విరివిగా సప్లయి కాకపోవడము, పీటిఖరీగులు పెరుగుట జరిగినది. ఈ సరకుల వ్యాపారస్థులు నిన్న సాయంకాలము రాబర్టుసన్‌పేటలో శ్రీ నీలి నాగభూషణంగారి అధ్యక్షతను బహిరంగసభ చేసి సంఘమొకటి స్థాపించిరి. ఈ రోజునుండి సోడా 0-0-6 చొ॥న తమల పాకల ఖిల్లి 0-0-6 చొ॥న, బీడీలు కానికి 5 చొ॥న, దసరాసిగరెట్లు కానికి నాల్గు చొ॥ప్పున విక్రయించుటకు తీర్మానించబడెను.

పొదలకూరిలో బీదలకు ధాన్యం సప్లయి

పొదలకూరు, జనవరి 5:— నెల్లూరుజిల్లా పొదలకూరి వాస్తవ్యులు శ్రీ డేగా రామిరెడ్డిగారు పొదలకూరిలో కొందరు వర్తకప్రముఖులు కలసి కొన్ని పుట్లధాన్యమును ప్రోసుచేసి పొదలకూరి బీదప్రజలకు పంచియిచ్చిరి. నేటి విపరీత ధరలు యేవిధముగ నున్నను తిరిగి మహాసూలుకాలమునందు అసలు ధాన్యము మాత్రమే చెల్లించేమరతుతో శ్రీ డేగా రామిరెడ్డిగారు పూచీవహించి పంచిపెట్టిరి.

అనంతపురంజిల్లాలో రబ్బరు ఉత్పత్తి

పీరియాడికల్ సమావేశంతీర్మానం

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, జనవరి 4:— అనంతపురం జిల్లా పీరియాడికల్ సమావేశము ఈదినం జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతను జరిగెను. జిల్లాకు సంబంధించిన అనేక విషయములనుగురించి చర్చించిన తర్వాత రబ్బరు ఉత్పత్తి ఎక్కువ చేయుటకు గానుపంచామతీ ప్రదేశాలలో రబ్బరు వృక్షములను నాటుటకు తీర్మానింపబడెను. గ్రామప్రజలలో ఉత్సాహము కలిగించుటకు రిక్రియేషన్ సెంటర్లు తాలూకాకు రెండువంతున స్థాపించుటకును తీర్మానించిరి. పేరుశనగపంట ఈ సంవత్సరము విఫలమైనందున కదిరి, తాడిపర్తి తాలూకాలలో గ్రేజింగ్ పద్ధతి వచ్చే పంటనుండి ప్రారంభించుటకు నిర్ణయింపబడెను.

ఆంధ్రవాల్మీకి శిలావిగ్రహము

పుత్తూరు, జనవరి 4:— కీర్తిశేషులైన, శ్రీ ఆంధ్ర వాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారి శిలా విగ్రహము పుత్తూరు పట్టణమునకు భక్తాగ్రేసరులు తెచ్చిపెట్టిరి. ఈ విగ్రహమును ఎవ్వరు తయారుచేసినది, ఎచ్చటినుండి వచ్చినది కూడా తెలియదు. సుమారు 4 మాసములుగా గ్రామగ్రామము ఊరేగింపులు, భజనలు మంగళవాద్యములతో ఈ విగ్రహము త్రిప్పబడుచు గడచిన వారమున ఇచ్చటికి వచ్చినది. పుత్తూరు డాక్టరుగారు ఈ విగ్రహమును పూరేగింపుతో తీసుకొనిపోయి తన మామిడితోటయందు స్థాపించియున్నారు. ఆ తోటయందే వాల్మీకి దేవళము కట్టించి అందు ఈ విగ్రహమును శ్రీ సీతా రామ లక్ష్మణవిగ్రహములు స్థాపించవలె నని ప్రయత్నములు జరుగుచున్నవి. (ఒ. వి.)

సంద్యాలలో బాడ్‌మింటను టూర్నమెంటు

నంద్యాల, జనవరి 3:— ఇటీవలి రాయలసీమ క్లబ్బువారిచే రెండవ రాయలసీమ బ్యాడ్‌మింటన్ టూర్నమెంట్సు గత వారమందు జరుపబడెను. అందు యీక్రిందివారు గెలుపొందిరి.

డబుల్స్:— శ్రీయుతులు పి. రంగమన్నారునాయుడు, జాన్‌లాబన్ (29-8; 29-11.)

అయిదుసుర్రి ఆట:— శ్రీయుతులు పి. రంగమన్నారునాయుడు, జాన్‌లాబన్, పి. ఆర్. జార్జి, యు. టి. రాజరత్నం, పి. ఏసుదాసుగార్లు (29-8; 29-11.)

బెన్నీ కంపెనీ స్థానిక ఏజెంటు అసు శ్రీయుత యస్. సుబ్బరాయలుగారు, టూర్నమెంట్సునందు గెలుపొందిన వారికి బహుమతుల పంచిరి. నంద్యాల రైల్వే స్టేషనుమాస్టరు యసు శ్రీయుత అబ్దుల్ వాహాబ్‌గారు పది రూపాయలను శ్రీయుత పి. రంగమన్నారునాయుడుగారికి బహూకరించి, వారి ఆటను ప్రశంసించిరి.

మౌనసపేట చక్కెరఫ్యాక్టరీ

మౌనసపేట, జనవరి 4:— స్థానిక చక్కెరఫ్యాక్టరీ మ్యానేజింగు ఏజంటుగారను, శ్రీ వి. రామలింగము మొదలియారుగారు ఇటీవల కీర్తిశేషులయినందున, మొన్నటి దినము ఫ్యాక్టరీ డైరెక్టరులు మీటింగు జరిపి ముందు ఫ్యాక్టరీనడుపుటకు సుముఖులై ఆలోచించిరి. ఇటీవల ఇండియాప్రభుత్వమువారు చక్కెరధరను హెచ్చించి యుండుటచే ఫ్యాక్టరీపనిని మరల ప్రారంభించుటకు గాను తీర్మానించినట్లు తెలియుచున్నది.

అప్పీలులో శిక్ష రద్దు

(న్యా॥ కింగ్, న్యా॥ హాపెల్)

చెన్నపురి, జనవరి 5:— చిరుమామిళ్ల కోటయ్య మరి నలుగురిపై కాశయ్య అనువాని హత్య ఆరోపణసందర్భమున గుంటూరుజిల్లా సెషన్సుజడ్జి విధించిన శిక్షపై ముద్దాయిలు గావించిన అప్పీలులో న్యాయమూర్తి తీర్పునిచ్చుచు వారిశిక్షను రద్దుగావించి వారిని విడుదల చేయుటకు ఉత్తర్వుల గావించిరి.

కేసు వివరాలు

గత సంవత్సరాది పండుగరోజున దుంగినుండి ధర్మవరం గడికి ప్రభలతీసుకు పోయే సందర్భంలో, గూడా కాశయ్య అను వతనిని 1 నెం॥ 8 వరకు ముద్దాయిలు హత్యచేసిరని ద్వీపాంతరవాస శిక్షనూ, 4, 5 ముద్దాయిలు తీవ్రముగ గాయపరచినందులకు అయిదేసేండ్లు కఠిన శిక్షయూ విధిస్తూ 6 మొదలు 10 వరకూ ముద్దాయిలు విడిచిపెట్టిరి. హైకోర్టు అప్పీలులో పైవిధముగ తీర్పు ఉండెను.

రోలండ్ బ్రాడెల్, శ్రీ కె. ఎస్. జయరామఅయ్యరు, జి. వి. చౌధరిగారలు అప్పెలెంట్లు తరపుననూ పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషను తరపుననూ వాదించిరి.

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రి విరచితము. సమస్తమూలికల ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్ప ఔషధయోగములు అభివర్ణింపబడినవి. నవీనవైద్యమతము ననుసరించియు గుణములు తెలుపబడినవి. రు 5-0-0 మనీఆర్డరు పంపి దగ్గర రైల్వేస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

గవర్నరు యుద్ధనిధి

వినోదం, విశ్రాంతి లేకుండ ఎప్పుడు పనిచేస్తుంటే సైనికుల బుద్ధి మందగిస్తుంది!

గవర్నరుగారి "సైనిక సౌకర్యనిధి"కి

చందా నొసంగి

సైనికుల విరామకాలమును వినోదకరంగా చేయండి.

దీపములు-ఆర్పించడము అపాయములకు కారణము..

ఎవరెడీ టార్చిలో మీముఖలను కాపాడుకొనుడు.



జాగ్రాటా రాత్రులలో ప్రమాదము కల్గును. తరుచు ప్రమాదములు, మరణములుకూడ సంభవించుచుండును. ప్రమాదములకు గురికాకుడు. ఎవ్వర్‌రెడీ బ్యాటరీలు ఎవ్వర్‌రెడీ బల్బు అమర్చబడిన ఒక ఎవ్వర్‌రెడీ ఫ్లాష్ లైటును దగ్గరనుంచుకొనుడు. చీకటిలో అదే మీకు మంచి రక్షణ.

విమానదాడి రాత్రులందు మీ ఎవ్వర్‌రెడీ మీ కొక వరములాగున పనిచేయును. అది మీ దాపున్న రక్షణగృహమునకు వెంటనే పోవుటకు తోడ్పడును. "విమానదాడి రాత్రియందు మీ ఫ్లాష్ లైటును మరుసుచేయుడు."

అవసరమునకు సిద్ధముగా నుండుడు. ఎప్పుడు అవసరముగా ఒక ఎవ్వర్‌రెడీ బ్యాటరీలకట్టును దగ్గర నుంచుకొనుడు.

Buy DEFENCE SAVINGS CERTIFICATES MAKE INDIA STRONG

EVEREADY FLASHLIGHTS, BATTERIES & BULBS

అవిదీర్ఘకాలము పనినిచ్చును

గర్భనోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. పేలలోలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.



ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చులు, వైండింగ్ వైర్లు, ఇన్సులేటింగు సామాన్లు, కేబిల్సు, వెల్డింగు ఎలక్ట్రోడ్సు వాటిపరికరాలు వగైరా.

మెషినరీ, యినుపసామాను, వ్యయసాయ, పారిశ్రామిక పనిముట్లు, గ్రైండింగ్ పిల్స, ఆపరాట్లు, ప్లేటులు, లోహం కరిగించు మూసలు వగైరా.

కార్బొరన్ సెమ్ కమ్మీ, సీక్ రాట్లు, తదితర కార్బొరన్‌డం స్పెషలిస్టులు, డెమింగ్ వ్యవసాయపు పంపులు, యిళ్ళపనులకుపయోగపడు నీటిసిస్టంలు.

డెల్కో చిన్న మోటార్లు, నీటిసిస్టంలు.

వివరములకు:

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ,

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు అండ్ కంట్రాక్టర్లు.

13, బ్రాడ్వే, మద్రాసు.

ఫోన్: 8040. పోస్టు బాక్సు నెం. 95. Telegrams: "EASUN."

బ్రాంచి: వెస్టు టవర్ వీధి, మధుర.

సిగరెట్లు త్రాగువారికి ఒక్క మనవి

మీరు సిగరెట్లను, పెట్టె లేకుండానే తీసుకుని ఈ కాగితపు కరువును ఎదుర్కొనుటకు తోడ్పడ గోరుచున్నాము.

వందనములు

చిల్లర వర్తకులకు

ఈ ప్రకటనను కత్తిరించి మీ ఖాతాదారులకు చూపుడు.

ఇంపీరియల్ టుబాకో కం॥ ఆఫ్ ఇండియా లి॥ వారి ప్రకటన

భీమవరమున ఆగస్టులో జరిగిన అల్లరులు

(:)

మరిరెండు కేసులు

నైజాం ఆంధ్రప్రముఖుని అరెస్టు

(మా విలేఖరుల వద్దనుండి)

భీమవరం, జనవరి 4:—

15-8-42 తేదీరాత్రి భీమవరం, వేండ్ర స్టేషనులమధ్య రైలుపట్టాలు ఊడదీసినారని స్పెషల్ డ్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. మస్తాన్ సాహేబు గారు ఇం. పీ. కో. 147 సెక్షన్ క్రిందనూ, డిఫెన్సుచట్టం 35-4, 121 రూల్సుక్రిందనూ, ఆర్డినెన్సు-3 of 42-5 సెక్షన్ క్రిందనూ, కుముదవల్లి కాపురస్తులు శ్రీ నడింపల్లి వెంకట్రాజు, భూపతిరాజు సీతారామరాజుగారి కుమార్లు వెంకటపతిరాజు అనే బుల్లి వెంకట్రాజు, సాగి విస్సంరాజుగారి కుమార్లు, బుచ్చి రామరాజు అనే బుచ్చిరాజు, భూపతిరాజు వెంకట్రాజుగారి కుమార్లు, కృష్ణంరాజుగార్లు నలుగురుపైని, ఒకకేసును భీమవరం స్పెషల్ మేజస్ట్రేటు కోర్టులో దాఖలుచేసినారు. స్పెషల్ మేజిస్ట్రేటు శ్రీ వి. వి. శేషగిరిరావునాయుడుగారు సదరు కేసును ఫైలులోనికి తీసుకొని విచారణకు ఈ నెల 18 వ తేదీకి వాయిదా వేసినారు.

ది 16-8-42 తేదీ రాత్రి సుమారు 400 మంది వేండ్ర రైల్వే స్టేషనుకు వెళ్లి స్టేషను అధికారులపై దౌర్జన్యముచేసి రికార్డులు వగైరా తగులబెట్టినారని ఇం. పీ. కో. 147, 448, 149 సెక్షనుల క్రిందనూ, డిఫెన్సుచట్టం 35-4-121 రూల్సుక్రిందనూ, ఆర్డినెన్సు 5-7 సెక్షనుల క్రిందనూ, (1) గొట్టుముక్కల అప్పలరాజు, (2) ముదుండి వెంకట్రాజు, (3) దెందుకూరి సుబ్బరాజు, (4) గాదిరాజు నారాయణరాజు, (5) కలిదిండి నారాయణరాజు, (6) పునాదిరాజు నారాయణరాజు, (7) కొత్తపల్లి కృష్ణంరాజు, (8) సాగి నారాయణరాజు, (9) సాగి వరహాలరాజు, (10) సాగి వెంకట్రాజు, (11) భూపతిరాజు సోమరాజు, (12) సాగి సత్యనారాయణరాజు, (13) భూపతిరాజు సుబ్బరాజు, (14) భూపతిరాజు నారాయణరాజు, (15) భూపతిరాజు కృష్ణంరాజు, (16) సాగి విస్సంరాజు (17) వేగేళ్ల బంగార్రాజు, (18) నడింపల్లి వెంకట్రాజు, (19) సాగి బుచ్చిరాజు, (20) సాగి విశ్వనాథరాజు మొత్తం ఇరువదిమంది పైనిన్ని స్పెషల్ డ్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. మస్తాన్ సాహేబ్ గారు భీమవరం స్పెషల్ మేజస్ట్రేటు కోర్టులో కేసు దాఖలుచేసినారు. స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ వి. వి. శేషగిరిరావు నాయుడు సదరు కేసును ఫైలులోనికి తీసుకొని ఈనెల 18 వ తేదీకి వాయిదా వేసినారు.

కలెక్టరు ఆఫీసు కేసువిచారణ

ఈ వేళ, భీమవరం అల్లరుల సందర్భములో పెట్టబడిన నాల్గవకేసు అయిన కలెక్టరు ఆఫీసుకేసు విచారణ మరికొంత జరిగినది. దొంగ వెంకన్న అనే ఆఫీసు మసాల్జీ సాక్ష్యం ఇస్తూ, ఆఫీసు తగులబెట్టిన గుంపులో తాను గుర్తించిన పేర్లు చెప్పెను.

ప్రాసిక్యూటింగు ఇనస్పెక్టరు శ్రీ వై. వెంకయ్యనాయుడుగారి సాక్ష్యం తీసికోబడెను.

ఇంకా యీ కేసులో, బుడ్డిగ ఆదినారాయణ, ఆఫీసు జవాన్ గిన్ని వెంకన్న, అచ్యుతం అనువారలు సాక్ష్యం ఇచ్చినారు డిప్యూటి ఇనస్పెక్టరు ఆఫ్ స్కూలు సుమాస్తా అయిన శ్రీ వి. వి. సుబ్బయ్యగారుకూడ విచారింపబడిరి. ఇప్పటికి 27 మంది సాక్షుల విచారణ ముగిసినది. స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ వి. వి. శేషగిరిరావు నాయుడుగారు కేసును తిరిగి 21 తేదీకి వాయిదావేసినారు.

నైజాం ఆంధ్రప్రముఖుని అరెస్టు

హైదరాబాదు, జనవరి 5:—

నైజాం ఆంధ్రమహాసభ నిర్వాహకులలో నొకరును, హనుమకొండలో న్యాయవాదులుగనున్న శ్రీ కొలోజి నారాయణరావు డిఫెన్సుచట్టముక్రింద 8 వ తేది ఉదయం వంగలులో అరెస్టుచేయబడిరి.

తపాలపెట్టెవద్ద అక్రమచర్య

నరసారావుపేట, జనవరి 4:—

మొన్న మధ్యాహ్నం స్థానిక సబ్‌పోస్టాఫీసు తపాలపెట్టెవద్ద కాకుమాని సూర్యనారాయణరెడ్డి అను విద్యార్థి అక్రమచర్య జరిపి వెళ్లుచుండగ పోస్టాఫీసువారు అతనిని పట్టుకొని పోలీసువారి స్వాధీనమొనర్చిరి. పోలీసువారితనిని సబ్‌జైయిలనం దుంచిరి. ఈ విద్యార్థిని సోదాచేయగ ద్రావకం దొరకినట్లు తెలియుచున్నది.

చిత్తూరు కాంగ్రెసువాదులకు శిక్షలు

చిత్తూరు, జనవరి 6:—

సుమారు 20 దినములకు ముందు అరెస్టు కాబడి రిమాండులో నుంచబడిన చిత్తూరు తాలూకాలోని ఎట్టేపల్లి ఆశ్రమస్థాపకులగు శ్రీ శాంతానందస్వాములకు 4 నెలలు కఠిన శిక్షను, చిగురపల్లివాస్తవ్యులైన శ్రీ నారసింహారెడ్డిగారికి 6 నెలలు కఠిన శిక్షను, చిత్తూరు డిప్యూటీ మాజిస్ట్రేటుగారు వక్కవారమురోజులుగా విచారించి ఈ దినము తీర్పు చెప్పిరి.

ఆంధ్రదేశ వార్తలు

బందరు

జనవరి 3:—'అఖిలకళానమితి' అను ఒక సంస్థ బందరు నందు మొన్నటిదినము నెలకొల్పబడెను. శ్రీయుత పి. వి. రమాపతిరావుగారు ఈ సమితి ప్రారంభోత్సవము జరిపిరి. (స్వ. వి.)

నరసాపూరు

జనవరి 2:—హైలోన్నత పాఠశాల పిల్లలు ఆటిస్టెంటు పోడూరి సత్యనారాయణ. బి. ఎ. బి. ఇ.— డి. గారు గత నాలుగురోజులక్రింద స్వర్గమునకే చాలపక్షి ఈ వృద్ధుడు; వని పోయునని తెల్పుటకింతయు విచారింపదగియున్నదు. (స్వ. వి.)

గుంటూరు

జనవరి 3:—గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ అధికారి శ్రీయుత కె.రంగస్వామి మొదలియార్‌గారికి 'రాష్ట్రజాతీయ' చిరుగుడబట్టినసందర్భమున గుంటూరుజిల్లాబోర్డు సిబ్బందివారు 'క్లబ్' యావరణములో నిన్నసాయంకాలము 'టీ' పార్టీ యొసంగిరి. (స్వ. వి.)

పెంటపాడు

తాడేపల్లిగూడెం, జనవరి 2:—ఆంధ్రాన్ జాతీయ కళాశాల ఆంధ్రోపాధ్యాయులను కలవపూడి వేంకటాచార్యులు గారి అధ్యక్షతను నేడు పెంటపాడులో కోన రాఘవయ్యగారు తమ 'పట్టి' గ్రంథమును శ్రీ బాలవేంకటేశ్వర స్వామికి కృతి నమర్పణ మొనర్చిరి. (స్వ. వి.)

నరసాపేట

జనవరి 4:— ఇద్దరికి జిల్లాకలెక్టరు కమిటీవారు ఏర్పాటు గావింపబడియుండిన బలయుద్ధరణమును స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ విశ్వనాథయ్యర్‌గారు, మొన్నటిదినము ప్రారంభించిరి. ఈ సందర్భమున, ప్రాపగండా స్కూల్సు, యుద్ధ పిలుపులు ప్రదర్శింపబడినవి. (స్వ. వి.)

తెనాలి

జనవరి 3:— తెనాలిలో చినరావూరురోడ్డులో శ్రీ పి. శివశంకరపిళ్లై (డిప్యూటీకలెక్టరు)గారిచే కో-ఆపరేటివ్‌స్టోర్సు ప్రారంభోత్సవము గావింపబడెను. శ్రీ కొమ్మూరు వాకిత్వనాథశ్రేష్ఠిగారు శ్రీ కలెక్టరుగారికి స్వాగతపత్రము సమర్పించిరి. సహకారోద్యమమునుగురించి పలువురు మాట్లాడిన పిదప శ్రీ వాకిత్వనాథంశ్రేష్ఠిగారు అధ్యక్షతవహించిరి. (స్వ. వి.)

బేవినహల్లి

హిందూపూరు, జనవరి 3:— హిందూపురమునకు 3 మైళ్లదూరమునన్నున్న బేవినహల్లి గ్రామమున గ్రామస్థులు కలిసి పరస్పర సహకారంతో నిర్మించిన పాఠశాల ప్రారంభోత్సవమును శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు జరిపిరి. సరకల కృష్ణరావుగారు ఉపన్యసించిరి. పాఠశాలల కర్తవ్యమును గురించి బిళ్వాపట్టణపు సుబ్బరామశర్మగారు ఉపన్యసించిరి. వందనాలతో సభా వేడుక పూర్తియయ్యెను. (స్వ. వి.)

ఇందుకూరుపేట

జనవరి 3:— ఈ గ్రామములోని శ్రీ భారతి గ్రంథాలయపు వుత్సవ వార్షికోత్సవము, శ్రీ కరణికోట వేంకట సుబ్బయ్య, ఎం. ఏ, ఇ. ఇ. డి., గారి అధ్యక్షతను రేపు 31-12-42 దిన జయప్రదముగ జరిగెను. ఉదయభాషణ (పవిణ, శ్రీ సంగంబొట్ల నారాయణశర్మగారు (గ్రంథాలయములను గూర్చి) విద్యుల్లుగ నుపన్యసించిరి. శ్రీ గుత్తుపాటి వీరాదిరెడ్డిగారు ముఖ్యగా పలువురు పెద్ద లుపన్యసించిన తర్వాత అధ్యక్షులవు వందన సమర్పణముతో సభ సమాప్తమయ్యెను. (ఎ. వి.)

పొన్నూరు:

జనవరి 1:—పొన్నూరు హిందూ ఉచిత పరనాలయ ద్విశతి వార్షికోత్సవము శ్రీ ఉటుకూరి ఉపేంద్రగుప్తగారి అధ్యక్షతక్రింద శ్రీ కన్యకా పరమేశ్వరీ నిలయములో జరిగెను. శ్రీ జమిలి వర్తమాళ్యారుగారు (జానపదగేయ సంపాదకులు గుంటూరు) సభను ప్రారంభించిరి. పొన్నూరు అధ్యక్షైశ్య యువజనసంఘ ద్విశతి వార్షికోత్సవము శ్రీ కన్యకా పరమేశ్వరీనిలయంలో శ్రీ మాగలకృష్ణమూర్తి బి.ఎ, బి.ఎల్. గారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ పోలిశెట్టి ఆదినారాయణ గుప్తగారు సభను ప్రారంభించిరి. (స్వ. వి.)

కుముదవల్లి:

భీమవరం, జనవరి 2:—శ్రీ కీలకలింగకవి సమాజ గ్రంథాలయ 45 వ వార్షికోత్సవము జనవరి 2-వ తేదీన జరిగినది. శ్రీ ముదులపర్తి ఉపేంద్ర శర్మగారు అధ్యక్షత వహించిరి. శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రిగారు సభను ప్రారంభించిరి.

శ్రీ తాళ్లూరి లక్ష్మీపతిరావుగారు, శ్రీ దోసా బుద్ధనారాయణ మూర్తిగారు, శ్రీ వేగేశన నూరపరాజుగారు ప్రసంగించిరి. అధ్యక్షులవు అంతోపన్యాసముతోను, మంగళగీతములతోను సభ ముగిసినది. (స్వ. వి.)

నిడదవోలు

జనవరి 2:— శ్రీ శ్రీ దా॥ శ్రీ రామమూర్తిశర్మ, శ్రీ జ్యోతిష వేంకటరామశాస్త్రిగార్ల స్థిరత చిహ్నముగ పోటీ పంచెములు (పా॥ శ్రీ కె. నాగేశ్వరరావుగారిచే ప్రారంభింపబడి అయ్యవదముగ గత నెల 27 తేది మొదలు 31 వ తేది వరకు నిర్వహింపబడినవి. పై పోటీ పంచెములయందు శాస్త్రేయ్య టీమువారును—శాయిలాబా టీమువారును పైన బ్యాలో పిన్నర్సు మొదటిటీమువారును, రన్నర్సులో కండవవారును గెలుపొందిరి. శాస్త్రేయ్య టీమువారికి నిల్వరు కోలింగు కప్పును, మరియు రజతపతకములును, రన్నర్సుకు కూడ రజతపతకములు దా॥ విశ్వరామదాసుగారి ఆధ్యక్షతక్రింద సమావేశమైన సభలో నొసంగబడెను. (స్వ. వి.)

నందిగామ

జనవరి 3:— మద్రాసు రాష్ట్ర వ్యవసాయదారైక్యసంఘపు శ్రీ పి. హెచ్. రామారెడ్డిగారు గురువారంరోజున మద్రాసునుండి యీపురమున కేతించి, యిరటి వ్యవసాయ పరిశోధనాలయమును తనిఖీజేసిరి. మరునటి వుదయమున యిరటి కాటన్‌మార్కెటు కమిటీసభ్యులకు కలసికొని పత్తి మార్కెటుకు సంబంధించిన విషయములనూర్చియు, కాటన్ మార్కెటు కమిటిని అయ్యవదముగ నిర్వహించుటనుగూర్చియు వివరముగ చర్చించి, పుదిలేసూరవల నొసంగిరి.

కన్నూరుజిల్లా వ్యవసాయాధికారియగు శ్రీ సుబ్బాం అహమదుగారు యిరటికేతించి డైరెక్టరుగారిని సందర్శించిరి.

శ్రీ రామారెడ్డిగారు నిన్నటి మధ్యాహ్నము పెనుగంచిలకు బయలుదేరివెళ్లిరి. (స్వ. వి.)

బెజవాడ:

జనవరి 3:—కృష్ణాజిల్లా ఇంబరు స్కూలు టీచర్సు అందు టూర్నమెంట్సు టీనువారి యాజమాన్యమున యీ పట్టణములో మ్యునిసిపల్ హైస్కూలు ఆవరణలో యీనెల 6 లగాయతు 9 వరకు ఆటలు, పోటీపందెములు, జరుగుదురు.

శ్రీ పలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ సప్తమ వార్షికోత్సవము గాంధీనగరంలో వేయబడిన సభామండపములో శ్రీమతి చుండూరు రత్నమ్మ జమీందారిణిగారి అధ్యక్షతక్రింద యుక్తముగా జరిగినది. ఈ మహాసభకు రావు బహదూర్ శ్రీ కిల్లాపల్లి జాలయ్యశ్రేష్ఠిగారు, గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు ప్రారంభోత్సవము గావించిరి. శ్రీ కాళిదాసు భాస్కరనారాయణశ్రేష్ఠిగారు స్వాగతోపన్యాసం గావించిరి. శ్రీయుత జాగర్లమూడి పాపిరెడ్డిగారు జాతీయ గీతములు పాడిరి. (ఆం. న్యూ. స.)

మదరాసుకు బియ్యం సప్లయి

వారానికి 1200 టన్నుల సరఫరా

మదరాసు, జనవరి 7:—

వారానికి 1200 టన్నుల బియ్యం కడచిన నాలుగువారాలనుండి మద్రాసుకు సప్లయి చేయబడుచున్నవి. ప్రభుత్వంవారు తమ కొనుగోలు అధికారిద్వారా బెజవాడ ప్రాంతములందు ప్రత్యేకంగ మద్రాసునగరం సప్లయికి 9500 టన్నుల బియ్యం కొన్నారు. ఈ సరకులో ఇప్పటికే 4800 టన్నులు మద్రాసుకు పంపబడినవి. మిగతాధాన్యం 10 దినాలలో మద్రాసుకు చేర్చబడు నని తెలియుచున్నది.

మద్రాసులో ఇండియాప్రభుత్వం సప్లయి సభ్యుడు

ఇండియాప్రభుత్వం సప్లయిసభ్యుడు సర్ హరోమిమోడీగారు ప్రస్తుతము మద్రాసులో ప్రముఖులతోను వర్తకసంస్థలతోను సంభాషణలు జరుపుచున్నారు. నిన్న సాయంకాలము లాలీహాలులో ముస్లిం వర్తకసంఘ సభ్యులతో సైనికులదుస్తుల ఆర్డరుల విషయము గూర్చియు, యుద్ధావసరములకు గృహపరిశ్రమల ఉత్పత్తిని అధికముగ ఉపయోగించుట గూర్చియు చర్చించిరి. నిన్నటిదినం చెట్టినాడు కుమారరాజగారు మొన్నటిదినం నగరము నందలి పార్శీలు సర్ మోడీగారు విందులు సలిపిరి.

భూమి తనఖా బాంకుల సమావేశం

భూమి తనఖా బాంకుల 13 వ వార్షిక సమావేశం ఈనెల 9 వ తేది ఉదయం 10 గంటలకు మైలాపూరులోని మద్రాసు ప్రావిన్సియలు కో ఆపరేటివు బాంకి భవనమున జరుగును. అధ్యక్షులు సర్ బోగ్ గారు మహాసభను ప్రారంభించెదరు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

పొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ శతావధాని గడియారం వెంకట శేషశాస్త్రిగారిని గౌరవించుటకు పైసభ యాజమాన్యమున వి. పి. హాలులో ఒక బహిరంగసభ రేపు 8 వ తేదీ సాయం 6 గం. జరుగును. శ్రీ శాస్త్రిగారు తన ఉత్తమ గ్రంథమైన శివాజి ప్రబంధమునుండి కొన్ని భాగాలు చదివెదరు. డా॥ చిలుకూరి నారాయణరావుగారు అధ్యక్షత వహింతురు.

జన 12 నుండి యీ సభలో ప్రారంభోపన్యాసాలు హిందీతరగతి ప్రారంభమునకు.

మద్రాసులో కలరా

జనవరి 2 వ తేదితో అంతమొందిన వారమున నగరంలో 131 మందికి కలరా సోకినదనియు 42 రు మరణించిరనియు ప్రకటింపబడినది. డిసెంబరు నెల నుండి ఇంతవరకు 220 మందికి కలరా సోకినది. 81 మంది మరణించిరి. ఇప్పటికి 90 వేలమందికి టీకాలు వేయబడినది.

యస్. సత్యమూర్తిగారు

మధ్యరాష్ట్రంలో అమ్రోటిలోని ఇర్విన్ వైద్యశాలలో చికిత్సపొందుచుండిన యస్. సత్యమూర్తిగారు మద్రాసు పెరంబ్నియరికి రేపు తేదిరాత్రి లేబడి అన్నట వైద్యశాలలో నుంచబడిరి.

బి. జగన్నాథదాసుగారు

మద్రాసు కార్పొరేషను కాన్సిలరు శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు అనారోగ్యం వల్ల కార్పొరేషను సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చిరి.

చక్కెరను ఎక్కువధరకుఅమ్మినందుకు శిక్ష

జార్జిటవునులో ఒక ఆహారపదార్థముల దుకాణములో సుమాస్తాయను ఆరుయుగం కెట్టి అనువాడు ఒకబస్తాచక్కెరను ప్రభుత్వం నిర్ణయించినధరకంటె ఎక్కువ ధరకు అమ్మినందుకు దేశరక్షణ నిబంధనల క్రింద జార్జిటవును కోర్టు మేజస్ట్రీటు ముద్దాయికి 2 నెలల కఠినశిక్ష విధించెను.

పొర్రచేపకరచెను

తిరువల్లిక్కేణి సముద్రతీరమున మొన్న సాయంత్రం రాజు కెట్టిఅను 25 యేండ్ల జాలరివానిని ఒక పొర్రచేప కరచి గాయపరచెను. ఇతడు సముద్రంలో స్నానము చేయవెళ్లగా ఒక పెద్దచేపబహుశా పొర్రచేప కరచెను. వానిని ఆస్పత్రి జనరలు అసుపత్రిలో చికిత్సకుగాను చేర్చిరి.

రాకపోకలు

డా॥ జి. యస్. అరండేలుగారు, శ్రీమతి రుక్మిణీదేవిగారు బెనారెసునుండి నిన్న సాయంకాలము చెన్నపురికి తిరిగి వచ్చిరి.

దివాన్ బహదూర్ ఏ. లక్ష్మణస్వామిమొదల్యారు గారు చెంగల్పూరుకు మొన్న వెళ్లిరి.

సర్జను జనరలు మేజరు జనరలు హెచ్. స్కాట్‌గారు నిన్న ఉదయము పూనాకు వెళ్లిరి.

మీరు బక్కపలచనగాను, ఆరోగ్యముగాను యేల ఉండగూడదు?

ప్రతిరాత్రియు రెండు బైల్ బీన్సు సేవించవలెనను సూత్రము అనుసరించిన మీకు సుఖము, ఆరోగ్యము, అందము ఆనందకరమయిన జీవితము కూరును.

బైల్ బీన్సుమీకు క్రొత్త ఆరోగ్యమును బలము నిచ్చుటయే గాక మీఆకారమును మార్చి మిమ్ములను బక్కపల్చగాను, యువకులుగాను చేయును. మీరు సర్వకాలమును ఆరోగ్యముగాను, అందముగాను నుండవలె నన్న నిద్రింపబోవుటకు ముందు రెండు బైల్ బీన్సును సేవించుడు.

ప్రతిరోజు 1,000,000 బైల్ అమ్ముడగుచున్నవి.

మందులవర్తకు లందరును బైల్ బీన్సును అమ్ముదురు. సీసా రు. 1 ఉచిత శాంపిల్సుకు వ్రాయుడు. తపాలాఖర్చుకు ఒకఅణా చీటికూడ పంపుడు. ఏజంట్లు: దాదా అండ్ కో., పి. టి. మద్రాసు

బైల్ బీన్సు పనిచేయు విధము:—బైల్ బీన్సు స్వచ్ఛమైన దుంపపదార్థములచే తయారుచేయబడినవి. అందుచేత సుఖముగా ప్రతిరాత్రియును సేవించవచ్చును. జీర్ణశక్తిని వృద్ధిచేయును, రక్తమును శుభ్రపర్చును. స్థూలకాయులనుటకు కారణములగు క్రొవ్వు పదార్థములను ప్రతిదినమును తీసివేయును. మీ విధముగ సుఖము, ఆరోగ్యము, కలిగించును.

BILE BEANS

బైల్ బీన్సు సుఖముగాను, అందముగాను ఉంచును.

రక్త—దోషాంతక్

(రిజిష్టర్డు)

రక్త-దోషాంతకము రక్తమును పరిశుభ్రపర్చుటలో ప్రశస్తమైనది. కొరుకుడు రోగమునకు అద్భుతమైనది. మచ్చలు, పురాణగజ్జి, తామర, కురుపులు, పొడవలను చర్మవ్యాధులను మాన్పును. అది ఆకలిని పెంచి జీర్ణశక్తిని వృద్ధిచేసి, బలవర్ధకావధంగా పనిచేస్తుంది. స్త్రీల కుసుమలకు దివ్యౌషధం.

సౌందర్యము ప్రసాదమే, కాని రక్త-దోషాంతకాన్ని వాడి చర్మాన్ని అందంగా మచ్చలు లేకుండా చేసుకోవచ్చును. అది రక్తాన్ని శుభ్రపర్చి, చర్మవ్యాధులను, వ్యాధులయొక్క మూలాన్ని నాశనం చేస్తుంది.

ప్యాకెట్లు: 6 ఔన్సులు, 16 ఔన్సులు.

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD. (Sec'd)

హెడ్డాఫీసు: హైదరాబాదు, డక్కన్.

ప్రొపైటర్లు: ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్., అహమ్మద్‌నగరం.

మద్రాసు హైకోర్టు:

జామీను అంగీకరణ

(న్యా॥ బయర్సు)

మదరాసు, జనవరి 7:—

ధర్మలింగ తేవార్ మరినల్లురు వర్తకులు ఫుడ్ లైసెన్సు కంట్రోల్ ఆర్డరుక్రింద లైసెన్సులేక సిలకకు బియ్యము ధాన్యము పంపి 7-7-42 తేదీన అమ్మినందులకు భారతరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడి తూర్పు తంజావూరు సెషన్సుజడ్జిచే జామీను నిరాకరించబడిరి. దానిపై ముద్దాయి దాఖలు చేసుకున్న పిటిషనుపై వారికి క్రిందికోర్టువారు జామీను నిరాకరించినను, ఎప్పుడో ప్రాసిక్యూషనువారు సాక్ష్యము సమకూర్చుకొనువరకు నిర్బంధమునం దుంచవలెనని వెదకుచు న్యాయమూర్తి సెక్యూరిటీపై జామీను కంగీకరించిరి.

* * *

న్యా॥ అబ్దుల్ రహ్మాన్

మద్రాసు హైకోర్టు జడ్జిగ ఉన్న న్యా॥ అబ్దుల్ రహ్మాన్‌గారు లాహోర్ హైకోర్టు న్యాయమూర్తిగ నియమించబడిరి. ఫిబ్రవరి 18 వ తేదీన ఆయన ఛార్జు గైకొందురు. వీరు 7 ఆగస్టు 1937 సం॥ న ఇక్కడి న్యాయమూర్తిగ నియమించబడిరి. వీరు ఈ నెలాఖరునగాని, వచ్చేనెల మొదటివారంలోగాని ఇచ్చటనుండి వెడలిపోవుదురు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 7:—		1-0 గం
పవరను 1-కి	(టోకుధర)	48-0-0
పవరను 1-కి	(చిల్లరధర)	48-4-0
పెట్లా బంగారు	(తులం)	65 9-0
గోల్డుమూసా తులము 1-కి		64 15-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	100 8-0
వెండి తులం	1-కి	1-0 8

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

మలబద్ధము, అజీర్ణము

మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించుటకు

రోజాపుష్ప లేహ్యము

వాడుడు. మధురమయినది.

15 కుండబిళ్ళ అ 12/- వి.పి.చార్జి అ 7/-

పి. శి. ఏ. అండ్ కంపెనీ, 2 ఆయుర్వేదమహాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

ధాన్యపు ధరలు

మదరాసు, జనవరి 7:—

కందిపప్పు (ఆగ్రా)	195	26-2-9	28-4-9
పంజాబు సెనగలు	205	29-4-9	29-8-9
,, సెనగపప్పు	205	29-12-9	30-0
హిందుస్తాన్ సెనగలు	200	23-8-9	28-14-9
,, సెనగపప్పు	205	28-8-9	29-0-9
పళాణి (195 పౌ)		19-0-9	19-4-9
కందులు (205 పౌ)		22-0-9	22-8-9
ఉద్దులు (225 పౌ)		23-14-9	24-8-9

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras